ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 01 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 273
Sunday 01 February 2026 | Vol.No 27 Issue No .273
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

- ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు



న్యూఢిల్లీ,జనవరి31 : కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, మిగతా 2లో..

## గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

- పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి
- త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- దేవాలయాల్లో వసతులపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి
- రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ మరమ్మత్తులకు పెద్దపీట
- 2036 ఒలింపిక్స్ నాటికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి
- విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్,జనవరి31 : వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర మిగతా 2లో..

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

- గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
- అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,జనవరి31 : కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని మిగతా 2లో..

## గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి
- కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్



హైదరాబాద్,జనవరి31 : మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి మిగతా 2లో..

## జిహెచ్ఎంసి బడ్జెట్కు ఆమోదం


- రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన
- ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం




హైదరాబాద్,జనవరి31 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. మిగతా 2లో..

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

- శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



ముంబై,జనవరి31 : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు మిగతా 2లో..

## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

- నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు
- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఎసిపికి తనను విచారించే అధికారమే లేదు
- జూబ్లీహిల్స్ ఎసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి



హైదరాబాద్,జనవరి31 : జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ మిగతా 2లో..

## కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ

- గిన్నిస్ రికార్డుకెక్కిన కార్యక్రమం
- సైకిల్‌పై ప్రజావేదిక వద్దకు చేరిక



చిత్తూరు,జనవరి31 : కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబురెండో రోజు పర్యటన కొనసాగింది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం మిగతా 2లో..




## రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు
- అందుకోసం 700 కోట్లు తగలేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం
- కుప్పం పర్యటనలో మండిపడ్డ సిఎం చంద్రబాబు



చిత్తూరు,జనవరి31 : ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల మిగతా 2లో..

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

- పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



హైదరాబాద్, జనవరి31 :మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం మిగతా 2లో..

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

### గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్‌ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

### జిహెచ్‌ఎంసి బడ్జెట్కు ఆమోదం

ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్‌ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్‌ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్‌ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్‌ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

### కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

### కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ




ముఖ్యమంత్రి మాట్లాడారు. నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాం. కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం. గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదు.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి. ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే సైకిల్‌కు ఛార్జింగ్ పెట్టుకోవచ్చు. ఈ సూపర్ సైకిల్.. పైసా ఖర్చు లేకుండానే దూసుకెళుతుంది. సైకిల్‌కు ఓటేశారు.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం అని సీఎం చంద్రబాబు అన్నారు. అంతకుముందు శివపురం నుంచి ప్రజావేదిక వరకు ఈ-సైకిళ్ల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో చంద్రబాబు పాల్గొని దాదాపు 3 కి.మీ ఈ-సైకిల్‌పై వచ్చారు. 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రకటించారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన బిజీబిజీగా సాగుతోంది. రెండో రోజు శనివారం ఉదయం కడపల్లిలోని తన నివాసంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు గుడిపల్లి మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. ఆ తర్వాత 11:00 గంటలకు శాంతిపురం మండలం తుమ్మిసి మోడల్ స్కూల్ సమీపంలో 'ఈ-సైకిల్ పంపిణీ-గిన్నిస్ వరల్డ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. తుమ్మిసి వద్ద జరిగే బహిరంగ సభ కార్యక్రమం వేదిక వరకు కిలోమీటర్ మేర ఈ-సైకిల్‌పై చంద్రబాబు వెళ్లారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ కంపెనీల స్టాళ్లను ఆయన పరిశీలించారు..కుప్పం పర్యటన నిమిత్తం.. శుక్రవారమే చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం కుప్పం నుంచి రాజధాని అమరావతికి బయల్దేరనున్నారు.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పారదర్శకతను పాటించాలని అన్నారు. గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ముఖ్యకార్యదర్శులు శైలజా రామయ్యర్, సందీప్ కుమార్ సుల్తానియా, ఎన్. శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తీ, సెర్ప్ సీఈఓ దివ్య, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శృతి ఓఝా, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హన్మంతు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఎస్. హరీష్, డైరెక్టర్ స్పోర్ట్స్ సోనిబాలా దేవి, డైరెక్టర్ కల్చర్ నరసింహారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

పాల్గొన్నారు. ఎన్సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనుకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు.. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు



రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించు కుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడు తున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# సంపాదకీయం

## బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రెతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్ధంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది. బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్-డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

## రాజకీయ కక్ష సాధింపు తో కేసీఆర్ కు నోటీసులు మాజీ ఎంపీ నామ



ఖమ్మం బ్యూరో, జనవరి31(విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ విచారణకు సహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని, తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారని అయితే ఏకపక్షంగా తిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని నామ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## రికార్డు స్థాయికి భారత విదేశీ కరెన్సీ నిల్వలు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 31 (విజన్ ఆంధ్ర ): దేశ ఆర్థిక బలాన్ని చాటేలా భారత విదేశీ మారక ద్రవ్య నిల్వలు (Forel Reserves) సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. తాజా గణాంకాల ప్రకారం గత వారం భారత విదేశీ మారక ద్రవ్యం 8.053 బిలియన్ డాలర్లు పెరిగి మొత్తం 709.413 బిలియన్ డాలర్లకు చేరుకుంది. , ~ , | Ĭ( esÁ£qyÔ<ŋ€ýÙĿŽVÔ(All Time High) గా నిలిచింది. రూపాయి స్థిరత్వం,ఎగుమతుల పెరుగుదల,విదేశీ పెట్టుబడుల ప్రవాహం వంటి అంశాలు ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. పెరిగిన విదేశీ నిల్వలతో అంతర్జాతీయ మార్కెట్లలో భారత్‌కు మరింత విశ్వసనీయత పెరుగుతుందని,దిగుమతుల చెల్లింపుల్లో భద్రత బలపడుతుందని విశ్లేషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత ఆర్థిక పరిస్థితులు కొనసాగుతున్న సమయంలో భారత్ ఈ స్థాయిలో నిల్వలు సాధించడం విశేషమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విదేశీ కరెన్సీ నిల్వల పెరుగుదల దేశ ఆర్థిక వ్యవస్థకు రక్షణ కవచంగా పనిచేస్తుందని, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇది బలమైన ఆధారంగా నిలుస్తుందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు...

## ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

### చిన్నారులను ఆశీర్వదించిన మండల ప్రెసిడెంట్ మంగీలాల్ నాయక్



జూలూరుపాడు ఫిబ్రవరి 1 (విజన్ ఆంధ్ర) 31 జనవరి శనివారం జూలూరుపాడు యల్లంకి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పగడాల అఖిల్, శివ స్వరూప దంపతుల ఇద్దరు కుమార్తెల ఓణీల అలంకరణ వేడుక జరిపించారు ఫంక్షన్ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్ మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఇద్దరు చిన్నారులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులతో పాటు ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు ఆర్కె నాయుడు, సర్పంచ్ కోర్సా రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు మల్లికార్జున్, కిషన్ , వీరభద్రం ఉసికల వెంకటేశ్వర్లు,చలమల పెద్ద నరసింహారావు రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు'.. మావి చేతల పనులు! మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు ఆర్ సి , జనవరి 31 (విజన్ ఆంధ్ర): "ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.

ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

- చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల



సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్ర స్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఏదులాపురానికి కొత్త హంగులు

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదవీ విరమణ ముగింపు కాదు కొత్త జీవితానికి నాంది

**విధి నిర్వహణలో పోలీసు శాఖకు ప్రతిష్ట పెంచినందుకు అభినందనలు**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

**పదవి విరమణ పొందిన 5మంది పోలీసు అధికారులకు సన్మానించిన ఎస్పీ**

వనపర్తి జనవరి 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) పదవీ విరమణ ముగింపు కాదని కొత్త జీవితానికి నాంది అని విధి నిర్వహణలో పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచినందుకు పదవి విరమణ పొందుతున్న వారికి అభినందనలు తెలుపుతున్నానని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అన్నారు. పోలీసుశాఖ ప్రతిష్టను పెంచిన సేవలకు అభినందనలు.విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్ష పదవి విరమణ ఒక ముగింపు కాదు, కొత్త జీవనానికి ఆరంభం.సేవలకు సలాండ విశ్రాంతికి శుభాకాంక్షలు.ఖాకీ యూనిఫాం ధరించి ప్రజల రక్షణకే జీవితాన్ని అంకితం చేసిన పోలీసు అధికారులు పదవీ విరమణ పొందినా, వారి సేవల విలువ మాత్రం ఎప్పటికీ తరుగదని జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, ఐపీఎస్., గారు అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో వివిధ కాలంగా పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో అందించి పదవీ విరమణ పొందుతున్న ఐదుగురు పోలీసు సిబ్బందికి ఘనంగా సత్కరించి అభినందించారు. వనపర్తి జిల్లాలోని పదవి విరమణ పొందుతున్న వారిలో జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ ఎస్సైలు బాలయ్య, దేవేంద్రయ్య, పెబ్బేరు ఏఎస్సై శ్రీనివాసులు, వనపర్తి రూరల్ ఏఎస్సై దౌలత్ ఖాన్, ఆత్మకూరు హెడ్ కానిస్టేబుల్ మన్నెపు రెడ్డిలి ఆరుగురు పోలీసు అధికారుల దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు, వారి నిబద్ధతతో కూడిన సేవలకు జిల్లా పోలీసుశాఖ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...



త్యాగం, క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను పెంచిన ప్రతి అధికారి సమాజానికి ఆదర్శమని అన్నారు. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ సహజమని. ప్రతి ఒక్కరూ నచ్చిన రంగంలో ఏదో ఒక వ్యాపకాన్ని అలవాటు చేసుకొని చురుకైన జీవన విధానాన్ని కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం ఖాళీగా ఉండటం వల్ల నిరుత్సాహం కలగవచ్చని, అందుకు బదులుగా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. పదవీ విరమణ అనంతరం పొందే ఆర్థిక లాభాలను ప్రయోగాలకు లోనుచేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అనేక త్యాగాలతో కూడుకున్నదని, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల రక్షణ, న్యాయ పరిరక్షణ కోసం సేవలందించడం గర్వకారణమని తెలిపారు. కష్టపడి, నిబద్ధతతో పనిచేసినపుడే తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన జీపీఫ్, ఇన్స్యూరెన్స్ తదితర బెనిఫిట్స్ బిల్లులను అందజేసి, మిగిలిన ప్రయోజనాలు కూడా త్వరితగతిన అందేలా చూడాలని సంబంధిత సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరా రెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ, జిల్లా పోలీసుకార్యాలయం ఏ ఓ, సునందన, కొత్తకోట సీఐ, రాంబాబు,వనపర్తి సీఐ, రత్నం, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, అప్పలనాయుడు, పదవీవిరమణ పొందిన పోలీసుఅధికారుల కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని ఎంపిక చేయండి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ ఆర్ సి , జనవరి 31 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు గాను అనువైన కేంద్రాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యూ సి గోదామును మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై పరిశీలించారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న 6 మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాలు అనువుగా ఉండాలని ,ప్రతి మున్సిపాలిటీకి ఒక కౌంటింగ్ హాల్ తో పాటు, స్ట్రాంగ్ రూమ్, సీలింగ్ రూమ్ తదితర సౌకర్యాలు ఉండాలని, ఆ విధంగా అధికారులు ఓట్ల లెక్కింపు కేంద్రాలను చూడాలని చెప్పారు.ఆర్జాల బావి ఎస్ డబ్ల్యు సి గోదాం తో పాటు ,ఇంకా ఏవైనా అనువైన భవనాలలో ఓట్ల లెక్కింపుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు





కలెక్టర్,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డిని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపుకు అనువైన విధంగా హాల్స్, పోటీ చేసిన అభ్యర్థులు,ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరికీ సౌకర్యంగా ఉండేలా రవాణా సదుపాయం అన్నింటిని దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,ఎస్ బ్యుసి రీజనల్ మేనేజర్ వీరమల్లు, మేనేజర్ మురళి ,మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.


## కొత్తకోట బి సి హాస్టల్లో కలుషిత ఆహారం తినడం వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించి ధైర్యం చెప్పిన జిల్లా కలెక్టర్**

వనపర్తి జనవరి 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) కొత్తకోట బి.సి. వసతి గృహంలో కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో ముందుగా స్థానిక కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక వైద్య చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థులు త్వరగా కోలుకునే విధంగా వైద్య సిబ్బంది అందరూ మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి సైతం ఆసుపత్రి సందర్శించి వైద్యులతో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి దగ్గరుండి వైద్య సేవలు పర్యవేక్షిస్తున్నారు.

## హైదరాబాద్‌లో విషాద ఘటన



హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 31 (విజన్ ఆంధ్ర ): రైలు కింద పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య. చర్లపల్లి ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ మధ్య ఈరోజు తెల్లవారుజామున 2:30 గంటల సమయానికి, రైల్వే ట్రాక్‌పై మృతదేహాలను చూసి వాకిటాకీ ద్వారా సమాచారమిచ్చిన గూడ్స్ రైలు లోకోపైలట్ . ఘటనా స్థలానికి చేరుకుని మృతులు బోడుప్పల్ ప్రాంతానికి చెందిన పిన్నింటి విజయశాంతి(38), విశాల్ రెడ్డి, చేతన రెడ్డిలుగా గుర్తించిన పోలీసులు. విజయశాంతి తన కూతురు చేతన(ఇంటర్ సెకండ్ ఇయర్), కొడుకు విశాల్ రెడ్డి(ఇంటర్ ఫస్ట్ ఇయర్)లతో కలిసి ఉంటుందని, ఆమె భర్త సురేందర్ రెడ్డి నెల్లూరులో ఉంటున్నాడని పోలీసుల నిర్ధారణ. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి జూమ్ సమావేశం



హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 31( విజన్ ఆంధ్ర )
నేతలకు దిశానిర్దేశం చేసిన సీఎం
గెలిచే అభ్యర్థులకు బీఫాం ఇవ్వండి.
నాయకులు తమకు నచ్చిన వాళ్లకు టికెట్ ఇవ్వండి కాదు.

సమష్టిగా పని చేస్తే విజయం సాధిస్తామని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రుజువు చేశాయి. కంటోన్మెంట్,జూబ్లీహిల్స్‌లో కలిసి పనిచేసి విజయం సాధించాం. మున్సిపల్ ఎన్నికల్లో కూడా నాయకులు అంతా కలిసి పని చేసి గెలిపించుకోవాలి. చైర్మన్, మేయర్‌లను ప్రకటించకండి. సామాజిక సమీకరణాల ప్రకారం చైర్మన్‌లను ఎంపిక చేయాల్సి ఉంటుంది..

## బోరెడ్డి మంజుల శ్రీనివాస్ రెడ్డి దంపతులు రూ.5116/- ఊర పండగ కు విరాళం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా దోమకొండ ఊర పండగకు విరాళం అందజేత.. దోమకొండ లో జరుగుతున్న ఊర పండగకు గ్రామానికి చెందిన బోరెడ్డి మంజుల శ్రీనివాస్ రెడ్డి దంపతులు రూ.5116/- విరాళంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య కు ఆయన నగదును అందజేశారు. ఊర పండగ అమ్మవార్లకు ముక్కులోభాగంగా విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలోఊర పండగ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మర్రి శేఖర్, కూర చంద్రం, సంతోష్ రెడ్డి, సిద్ధారెడ్డి, బాపురెడ్డి, నల్లపు శ్రీనివాస్, గణేష్, నాగరాజ్, పాలకుర్తి శేఖర్, బీసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థినుల అస్వస్థత

## కొత్తకోట బీసీ గురుకుల హాస్టల్ లో ఘటన
## వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికు తరలింపు
## వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు



వనపర్తి జనవరి 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రులలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యమంతంగా అంత చేయకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు అస్వస్థకు గురై అనారోగ్య పాలు అవుతున్నారు. అధికారులు హాస్టల్లో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి శనివారం కొత్తకోట ప్రభుత్వ గురుకుల హాస్టల్ లో కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థినులు వాంతులు చేసుకొని సొమ్మసిల్లి పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న హాస్టల్ సిబ్బంది హుటాహుటిన వనపర్తి జిల్లా ఆస్పత్రికి అంబులెన్సులో తరలించారు. మొదట 18 మంది వాంతులు చేసుకొని అస్వస్థకు గురికాగా ఆసుపత్రికి



తరలించి వైద్య సేవలు అందిస్తుండగా మరో 12 మందికి వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యారు. వారిని కూడా వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఇదే విషయమై జిల్లా వైద్యాధికారి సాయినాథ్ రెడ్డి ని వివరణ కోరగా హాస్టల్లో ఆహారాన్ని పరిశీలించామని కలుషిత ఆహారము కనిపించలేదని గ్యాస్ట్రిక్ సమస్యతో ఇలా జరిగి ఉండొచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు. వైద్య సేవలు తీసుకున్న తర్వాత విద్యార్థినిలు కొత్తకోట లోని తమ ఆశలకు తరలి వెళ్లారు.
ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆసుపత్రికి చేరుకొని విద్యార్థినిలను పరామర్శించారు.



# అంతర్జాతీయ మార్కెట్లో భారీ పతనం
# బంగారం వెండి ధరలకు ఒక్కరోజే భారీ షాక్

హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 31 (విజన్ ఆంధ్ర ): అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకున్న కీలక పరిణామాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా భారీగా పడిపోయాయి.ఒక్కరోజులోనే బంగారం ధరలో దాదాపు 10 శాతం తగ్గుదల నమోదవడం దేశీయ మార్కెట్‌లోనూ ప్రభావం చూపుతోంది. తాజా సమాచారం ప్రకారం, తులం బంగారం ధర ఒక్కరోజే రూ.19,750 మేర తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,653గా కొనసాగుతోంది. ఇటీవలి రోజులుగా స్థిరంగా ఉన్న బంగారం ధరలు ఒక్కసారిగా భారీగా పడిపోవడం పెట్టుబడిదారులను ఆందోళనకు గురి చేస్తోంది.అదేవిధంగా వెండి ధరల్లో కూడా తీవ్ర పతనం నమోదైంది. ఒక్కరోజే కిలో వెండి ధర రూ.1,07,971 వరకు తగ్గింది. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,91,922గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధరలు సుమారు 34 శాతం వరకు పడిపోవడం ఈ తగ్గుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. డాలర్ బలపడటం, అంతర్జాతీయ



ఆర్థిక పరిస్థితులు, పెట్టుబడిదారుల లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) వంటి అంశాలు బంగారం, వెండి ధరల పతనానికి కారణాలుగా భావిస్తున్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ధరల్లో మరింత మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 31వ వార్డు బరిలో దుర్గం మల్లికార్జున్ గౌడ్

**- సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న**
**- వార్డు అభివృద్ధికి కృషి చేస్తా**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : వార్డు అభివృద్ధికి రాత్రింబగళ్లు పనిచేస్తానని 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దుర్గం మల్లికార్జున్ గౌడ్ అన్నారు. 31 వ వార్డుకు చెందిన శివరాం నగర్ కాలనీ నుండి పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల శివరాం నగర్ కాలనీకి చెందిన దుర్గం మల్లికార్జున్ గౌడ్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి



గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వ్యక్తులకు కౌన్సిలర్ టికెట్ ఇవ్వడం సమంజసం కాదని ఆయన అన్నారు. పార్టీనే నమ్ముకొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశానని ఆయన గుర్తు చేశారు. కౌన్సిలర్ అభ్యర్థిగా బిసి జనరల్ రిజర్వు కావడంతో పోటీ చేయాలని మా వార్డు ప్రజలు కోరిక మేరకే ఎన్నికల్లో నిలబడుతున్నానని నా అన్నారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నామినేషన్,పరిశీలన ప్రక్రియ పూర్తి..



మధిర జనవరి 31 ( విజన్ ఆంధ్ర ): మధిర మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను వివిధ పార్టీల నుంచి 178 నామినేషన్ దాఖలు కాక మొత్తం ఆమోదించబడ్డాయి..ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 వరకు విత్ డ్రా చేసుకునే వీలుంటుంది..అభ్యర్థులు మాత్రమే నామినేషన్ విత్ డ్రా కు అవకాశం..ఒకే అభ్యర్థి రెండు మూడు వార్డుల్లో నామినేషన్ వేసుకున్న సందర్భంలో ఒక్క నామినేషన్ మాత్రమే ఉంచి మిగిలిన వాటిని విత్ డ్రా చేసుకొనవలెను లేని పక్షంలో పూర్తిగా నామినేషన్ చెల్లదు.మధిర మున్సిపాలిటీలో ఫిబ్రవరి 11వ తేదీన జరిగే ఎన్నికలకు సంబంధించి 17 ప్రాంతాల్లో 22 వార్డుల్లో 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం... 14 కేంద్రాలను సమస్యాత్మకత కేంద్రాలుగా గుర్తించాం అక్కడ పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం..మున్సిపాలిటీ మొత్తంలోఐదు డివిజన్లో తొమ్మిది రూట్లు గా ఏర్పాటు చేశాం..పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుంది..మున్సిపాలిటీలోని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియో గించుకోవాలి.ఎన్నికల కోడ్ ఉన్నందున 49 వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ ఉంటే సీజ్ చేయబడుతుంది.సహకరించిన పోలీస్, ప్రెస్ మరియు ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు.మీడియా సమావేశంలో తెలియజేసిన మధిర తాహాసిల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్.

# మిట్టపల్లిలోని కేజీబీవీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో సందర్శించిన జిల్లా కలెక్టర్ హేమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 31 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి వద్ద గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)తో పాటు సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం ఆకస్మికంగాసందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం, గుడ్డు, క్యాలీఫ్లవర్ కూర, పప్పు, రసం, పెరుగుల పరిశీలించారు. విద్యార్థులకు డైనింగ్ హాల్‌లో మాత్రమే భోజనం వడ్డించాలని, ఇతర ప్రాంతాల్లో భోజనం వడ్డించరాదని సంబంధిత అధికారులనుఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, భోజనం చేసే సమయంలో క్రమశిక్షణతో కూడిన మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు మరల అన్నం లేదా కూరలు కోరినప్పుడు, వారు కూర్చున్న చోటికే వెళ్లి వడ్డించాలని వంట సిబ్బందికి ఆదేశించారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటిస్తూ, నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులు కడుపునిండా తినేలా వండించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వంటగది మరియు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈగలు, దోమలు రాకుండా డెటాల్ వంటి శానిటైజర్లతో క్రమం తప్పకుండా శుభ్రపరచాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ



కెమెరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. అనంతరం కేజీబీవీ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి, అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కూరల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, నిర్లక్ష్యంగా వంట చేసి విద్యార్థులకు ఆహారం అందిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నాణ్యమైన సరుకులతో రుచికరమైన ఆహారాన్ని వండి విద్యార్థులకుఅందించాలని సిబ్బందిని ఆదేశించారు. డైనింగ్ హాల్‌తో పాటుపరిసరాలను ఎల్లప్పుడూపరిశుభ్రంగాఉంచుకోవాలని సూచించారు.

## కామారెడ్డి జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు - ఎస్పీ యం.రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ( ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 4 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాద్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న సవరణలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు




నల్గొండ బ్యూరో జనవరి 31(విజన్ ఆంధ్ర): శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే అంశంపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బిఎల్ ఓ లు తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ,వారి పరిధిలో ఉన్న అన్ని ఇళ్లను సందర్శించి సమగ్ర ఓటరు సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఈ విషయంపై ఆర్డిఓలు బిఎల్ఓ లతో ప్రత్యేకించి సమీక్షించాలని చెప్పారు.బి ఎల్ ఓ లకు ఎక్కడైనా సహకారం అవసరమైతే సహాయం అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 7 ఏ పరిష్కారం పై తాసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ,ఈ విషయంపై వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పి సమీక్షిస్తూ బి ఎల్ ఓ లు తప్పనిసరిగా ఖచ్చితంగా ఇల్లిల్లు తిరగాలని, బిఎల్ఓ సహకారం అవసరమైతే జిల్లా కలెక్టర్లు సహాయకుల ను నియమించాలని, ఓటర్ మ్యాపింగ్ లో తప్పు జరగకుండా చూసుకోవాలని, బూత్ ఏజెంట్ల నియామకం విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, పెండింగులో ఉన్న 6,7,7 లను పరిష్కరించి వాటి సంఖ్య తగ్గించాలని, ఒకే పోలికలు ఉన్న వివరాల తొలగింపు పై దృష్టి సారించాలని, వచ్చే నెల నాటికి ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ను పురోగతిలోకి తీసుకురావాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి,విజయ్,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.




# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**-శివాజీ నగర్ ఇందిరాబాయి కాలనీ ఎంఐజి ల కొంత భాగం**
**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధి**
**-24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి తొడిగెల శ్రీదేవి సదానంద్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 (విజన్ఆంధ్ర) : వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి తొడిగెల శ్రీదేవి సదానంద్ రెడ్డి అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆర్చిక సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. శనివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గల 24వ వార్డుకు చెందిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. 24వ వార్డు పరిధిలో శివాజీ నగర్ ఇందిరాబాయి కాలనీ ఎంఐజిలో కొంత భాగం ఓటర్లు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గతంలో నేను కౌన్సిలర్గా చేసిన సేవలను గుర్తించి ఓటరు దేవుళ్ళు మరొక మారు అవకాశం కల్పిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి అధి నాయకత్వం పార్టీ అభ్యర్థి ఎవరు గెలుస్తారో క్షేత్రస్థాయిలో పరిశీలించి టికెట్ ఇవ్వాలని ఆమె సవినయంగా కోరారు. అంగ బలం అర్థబలం నాయకులతో అవినాభావ సంబంధం ప్రజాక్షేత్రంలో అనునిత్యం ప్రజా సంబంధాలు కలిగి ఉన్న అభ్యర్థిని గెలిపిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## పోలీస్ వారి ట్రాఫిక్ ఆంక్షలు



ఖమ్మం బ్యూరో జనవరి 31 ( విజన్ ఆంధ్ర ): జనవరి 31వ తేదీ రాత్రి నుంచి పెనుగంచిప్రోలు పట్టణంలోకి భారీ వాహనాలకు ప్రవేశం లేదు శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా భక్తులకు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి పోలీసు వారు ముఖ్య గమనిక. రేపు అమ్మవారి కళ్యాణ సందర్భంగా పట్టణంలో భక్తుల రద్దీ అధికంగా ఉండటం వలన ట్రాఫిక్ ఆంక్షలు ఖమ్మం, వత్సవాయి, మధిర అనిగండ్లపాడు ముచ్చంతాల వైపు నుంచి వచ్చే అన్ని వాహనాలకు మున్నేరు అవతల శృతి ఫంక్షన్ హాల్ సమీపంలో పార్కింగ్ సౌకర్యం ముండ్లపాడు వైపు నుంచి వచ్చే వాహనాలు సుబ్బయ్య గూడెం మైత్రి రోడ్డు నందు పార్కింగ్ సౌకర్యం ఏర్పాట్లు జగ్గయ్యపేట, మక్కపేట వైపు నుంచి వచ్చే వాహనాలు కు ఇండియన్ ఆయిల్ బంక్ ఎదురుగా సమీపంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాట్లు రేపు పెనుగంచిప్రోలు పట్టణ వాసులు పట్టణంలో నికి వారి సొంత వాహనాలు బైక్లు కారులను ఆలయం వైపుకు రాకుండా పోలీస్ వారికి సహరించాలని కోరారు

# తాండూరులో కల్తీ కోవా దందా

**- స్థావరాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి**
**- ఇద్దరు వ్యక్తులు అరెస్ట్**
**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తూ, విక్రయిస్తున్న వారిపై వికారాబాద్ జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ కోవా తయారీ, విక్రయం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మహమ్అమద్ అన్వర్ పాషా, టీమ్ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 120 కిలోల కల్తీ కోవాను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ విష్ణు హైదరాబాద్



చాంద్రాయణగుట్టకు చెందిన మొహమ్మద్ సల్మాన్ అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన కల్తీ కోవాతో పాటు నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం తాండూరు పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై తాండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఆహార పదార్థాల కల్తీకి పాల్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాల తయారీ లేదా విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆమె ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## హత్యాయత్నం చేసిన భర్త కుటుంబ సభ్యులపై కేసు

జన్నారం,జనవరి 31 (విజన్ అంధ్ర): భార్యపై హత్యాయత్నం చేసిన భర్త, కుటుంబ సభ్యులపై శనివారం కేసు నమోదు చేసినట్లు జన్నారం ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. ఆమె తెలిపిన వివ రాల ప్రకారం జన్నారం గ్రామానికి చెందిన రుబీనా తబ్ రోజ్ ను అదే గ్రామానికి చెందిన అబ్దుల్ జుబే రుతో 26 నవంబర్ 2021న పెద్దల సమక్షంలో 4 తులాల బంగారం,రూ.1.5 లక్షల నగదు,హోండా షైన్, ఫర్నిచర్ ఇచ్చి వివాహం చేశామని ఆ తర్వాత పెండ్లైన 15 రోజుల నుండి ఆమెను అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడని ఈ నెల 29న ఆమెను నానాబూతులు తిడుతూ, సెల్ ఫో నుతో తలపై కొట్టి, వైరుతో మెడ చుట్టూ గట్టిగా చుట్టి హత్యాయత్నంను పాల్పడ్డారని ఆమె అన్న అంజన్ ఖాన్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఆమె భర్త అబ్దుల్ జుబేర్,అత్త నూర్జాన్, ఆడపడుచు సహన పై హత్యాయత్నం కేసు నమోదు చేసుకున్నట్లు ఆమె తెలిపారు.

## సాయి పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) జనవరి 31: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల కొండపాక మండలంలో సాయి పబ్లిక్ స్కూల్ ఈరోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించినట్టు సాయి పబ్లిక్ స్కూల్ హెడ్మాస్టర్ బలగం దామోదర్ తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు భవిష్యత్తులో చాలాఉపయోగపడతాయని ఇప్పటినుండి వారికి క్రమశిక్షణ అలవాటు అవుతుందని అన్నారు. పిల్లలకు క్రీడలతో దిన చర్యలు ఉపాధ్యాయులతో ఇలా మెలిగాలి పిల్లలు ఎలా ఉంటారు అన్న భావన వారికి సొంతగా తెలిసి వచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంఈఓ గా సిహెచ్ తేజస్విని ప్రధానోపాధ్యాయులుగా రామ హంసక. ఎస్ వర్ధిని ఎస్ శివకుమార్. నికిత అశ్విని పల్లకి హర్షిత అభిలాష్ రజిత సుకన్య తదితరులు పాల్గొన్నారు అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆటలపోటీలోవిద్యార్థులకుబహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు

## వార్డు అభివృద్ధికి రాత్రింబగళ్లు పనిచేస్తా

- వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేపడతా
- ఓటరు దేవుళ్ళు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- 8వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మేడిపల్లి సువాని ముదిరాజ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కష్టపడతానని 8వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మేడిపల్లి సువాని ముదిరాజ్ అన్నారు. 8వ వార్డు పరిధిలో గల మద్గుల్ చిట్టంపల్లి టేకుల్ బీడ్ తండా పరిధిలోని ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఎనిమిదవ వార్డును అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఓటర్ దేవుళ్ళు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన వేడుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 8 వ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8వ వార్డు ఓటర్లు కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చి అభివృద్ధిని కళ్ళారా చూడాలని ఆయన ఆకాంక్షించారు.

# మహిళలు, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడంలో సమాజం కీలక పాత్ర పోషించాలి

### - తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్య నిర్వాహక చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బాల్యవివాహాలను అరికట్టడం, పోషక ఆహారం అందించడం పై ఒకరోజు శిక్షణ రాష్ట్ర హైకోర్టు ముఖ్య అతిథి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలతో మమేకమైన పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, సెల్ఫ్ అండ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు బాల్య వివాహాలు అరికట్టడం, చిన్నారులకు పోషకాహారం అందించడం , అవగాహన కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్య నిర్వాహక చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషీ శనివారం జిల్లా కేంద్రం లోని కళాభారతిలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కామారెడ్డి , మహిళ శిశు సంక్షేమ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యం లో మహిళలు , పిల్లల రక్షణ సామాజిక బాధ్యత అనే అంశంపై గ్రామ సెక్రటరీలు, కమ్యూనిటీ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు , కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషీ .ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ అతిథి గౌరవంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను జూనియర్ సివిల్ జడ్జి ఎం. సుష్మ వేదిక పైకి ఆహ్వానించారు. అనంతరం దీప ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి డా. చి. వి. ఆర్. ఆర్. వరప్రసాద్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ,అదనపు జిల్లా కలెక్టర్ వి. విక్టర్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ , జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల తమ ప్రసంగాల్లో మహిళలు, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడంలో సమాజం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అతిథి హాజరైన జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ మాట్లాడుతూ, బాల్య వివాహాల నివారణ, మహిళలపై వేధింపుల నిరోధానికి చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ముఖ్య అతిథి గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ మాట్లాడుతూ, బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారాయని, ఇవి చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్ తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం చేయడం చట్ట విరుద్ధమని, దీనికి పాల్పడిన తల్లిదండ్రులు, పెద్దలు, మధ్యవర్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికల హక్కులను కాపాడటానికి, వారి విద్యను ప్రోత్సహించడానికి సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోష్ చట్టం , బాల్య వివాహాల నిషేధ చట్టాల అమలులో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణలో న్యాయ సేవల సంస్థలు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా మళ్ళీ వచ్చే ఏడాది సమావేశం లో కామారెడ్డి జిల్లాలో ఎలాంటి కేసులు ఉండకుండా జిల్లాను ముందుంచాలని అన్నారు. ఈ సందర్భంగా పోష్ చట్టం , బాల్య వివాహాల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాల్య వివాహాల నుంచి రక్షించబడిన పిల్లలు (3), కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక అధికారులు (6), బాన్సువాడ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు (5) సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాల్లో కృషి చేసిన ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు వృద్ధులకు వీల్ చైర్లు, "పీపుల్ ఫర్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్" అనే ఎన్‌జీఓ ద్వారా ఐదుగురు మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం మహిళలు, పిల్లల రక్షణపై అవగాహన కలిగించే స్కిట్‌ను ప్రదర్శించింది. చివరగా సీనియర్ సివిల్ జడ్జి డా. సుర సుమలత వందన సమర్పణ అనంతరం న్యాయ సేవా కార్యాలయం లో మధర్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభించి, బార్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.

## ఫుట్‌పాత్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జనవరి -31 ( విజన్ ఆంధ్ర) : ఖమ్మం నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, ఆర్యోగం, భద్రత కల్పించే విధంగా ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. ఎస్ఆర్ &బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ పై వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసే పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగర అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాల నిర్మాణంతోనే కాకుండా ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే మౌళిక వసతులతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లు నడక ద్వారా ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. లైట్ గ్రే రంగులో గ్రానైట్ రాళ్లు ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉపయోగపడతాయని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, వాహనాలపై ఆధారపడకుండా నడకకు అనుకూలమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా కాలుష్యం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ యాకుబ్ అలీ, ఖమ్మం గ్రానైట్ యాజమాన్యాలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావానికి నిదర్శనం 40 ఏళ్ల పోలీస్ సేవకు సగౌరవ వందనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(విజన్ ఆంధ్ర): శాంతిభద్రతల పరిరక్షణలో 'అలుపెరగని సేవలు' పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు,అంకితభావానికి నిదర్శనం 40 ఏళ్ల పోలీస్ సేవకు సగౌరవ వందనం,రిటైర్మెంట్ తర్వాత ఆరోగ్యమే మహాభాగ్యం పదవీ విరమణ పొందిన అధికారులకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ సన్మానం, పోలీసు వ్యవస్థలో సుదీర్ఘ ప్రస్థానం ముగ్గురు అధికారుల పదవీ విరమణ వేడుక, కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు వీడ్కోలు సభ నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్‌చంద్ర, ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె. నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుదీర్ఘ కాలం పాటు శాఖకు విశిష్ట సేవలు అందించిన ప్రభాకర్ రెడ్డి (ఏఎస్ఐ, మాచారెడ్డి), కలదర్ రాజు (ఏఎస్ఐ, రామారెడ్డి), మరియు దాసరథ్ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్) గార్లను కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సుమారు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి ఈరోజు పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. 1985, 1989 బ్యాచ్‌లకు చెందిన వీరు ఉమ్మడి జిల్లాలో కానిస్టేబుళ్లుగా చేరి, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేశారు. ముఖ్యంగా దాసరథ్ 41 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించడం విశేషమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, రోజువారీ వ్యాయామం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులకు అందవలసిన అన్ని ప్రభుత్వ ప్రయోజనాలు సకాలంలో అందేలా చూస్తామని, భవిష్యత్తులో పోలీసు శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ వేడుకలో ఆర్ఐలు, ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొని అధికారులకు కరతాల ధ్వనుల మధ్య వీడ్కోలు పలికారు.

## 9వ వార్డు బరిలో ఎర్రోళ్ళ శిరీష రాజు


- బూరుగుపల్లి, సాయిబాబా కాలనీ
- వార్డు అభివృద్ధి లక్ష్యంగా కృషి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాలు చేపడతా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎర్రోళ్ళ శిరీష రాజు అన్నారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేపడతానని ఆమె స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోగల 9వ వార్డుకు చెందిన బూరుగుపల్లి సాయిబాబా కాలనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్రోళ్ల శిరీష రాజు విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని మొదటి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కాంగ్రెస్ పార్టీ మారకుండా పార్టీలోనే కొనసాగుతున్నానని ఆమె స్పష్టం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ ఎమ్మెల్యే గెలుపు కొరకు రాత్రింబగళ్లు కష్టపడి పని చేశానని ఆమె గుర్తు చేశారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ ఇవ్వడం సమంజసం కాదని ఆమె అన్నారు. 9వ వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## సిద్దిపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్లక్ష్య రాజ్యం..!

- చెత్తకుప్పగా మారిన ప్రాంగణం..!
- శిథిల టాయిలెట్లు.. భద్రతా లోపాలు..!
- స్టాంప్ డ్యూటీతో కోట్ల ఆదాయం..
  కానీ ప్రజలకు కనీస సౌకర్యాలే కరవు..!
- కనీసం నేమ్ బోర్డు కూడా లేని పరిస్థితి







సిద్దిపేట, ప్రతినిధి, జనవరి 31 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు వచ్చే ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయమైనప్పటికీ, ఇక్కడ మౌలిక సదుపాయాల లేమి స్పష్టంగా కనిపిస్తోంది. కార్యాలయ ప్రాంగణం మొత్తం చెత్తతో, ఎండిపోయిన ఆకులతో నిండిపోయి ఉండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. టాయిలెట్లు శిథిలావస్థలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కార్యాలయ భవనం గోడలపై పెచ్చులు ఊడిపోతూ, పచ్చిక పెరిగి నిర్మాణం క్రమంగా పాడవుతున్న పరిస్థితి నెలకొంది. విలువైన రికార్డులు, ఎలక్ట్రానిక్ మిషిన్లు ఉన్నప్పటికీ కనీస భద్రతా చర్యలు లేకపోవడం గమనార్హం. ఫైర్ సేఫ్టీ సదుపాయాలు లేకపోవడం ప్రమాదకరంగా మారింది. వికలాంగులు, వృద్ధులు రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి రావాల్సి వచ్చినప్పుడు వీల్‌చైర్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ వీల్‌చైర్ వెంట తెచ్చుకున్నా, మెట్ల పక్కన ర్యాంప్ లేకపోవడంతో కార్యాలయంలోకి వెళ్లడం సాధ్యంకాని పరిస్థితి ఉంది. అలాగే కార్యాలయానికి ఇరువైపులా ఉన్న దారులు పూర్తిగా గుంతలమయంగా మారి, ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి. "ఇక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వస్తే పని కంటే ఇబ్బందులే ఎక్కువ. ఇది ప్రభుత్వ కార్యాలయమా లేక పాడుబడ్డ భవనమా?" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిరోజూ వేల రూపాయల స్టాంప్ డ్యూటీ వసూలు చేస్తున్న కార్యాలయంలో కనీస శుభ్రత, నిర్వహణ లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు, సంబంధిత ఉన్నత శాఖలు ఇప్పటికైనా స్పందించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యోగ జీవితంలో పదవి విరమణ సహజం



హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 31 (విజన్ ఆంధ్ర ): హెడ్ కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్. హెడ్ కానిస్టేబుల్ శ్రీ రాంచంద్రారెడ్డి పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ రాంచంద్రారెడ్డి గారు పోలీస్ కానిస్టేబుల్‌గా జిల్లా పోలీస్ శాఖలో నియమితులై, గడిచిన 39 సంవత్సరాలుగా వివిధ పోలీస్ స్టేషన్లలో సాధారణ విధులతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కూడా అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. తనకు కేటాయించిన ప్రతి విధిని నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ, సర్వీస్ కాలమంతా ఏ చిన్న రిమార్క్ లేకుండా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాంచంద్రారెడ్డి గారు పోలీస్ శాఖకు అందించిన సేవలు అమూల్యమైనవని, ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే పోలీస్ శాఖ తరపున ఆయనకు మరియు ఆయన కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డీపీఓ సిబ్బంది, రాంచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యంకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు

### - జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : మహబూబ్‌నగర్ జిల్లాలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు (తేరు) రథోత్సవానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో బందోబస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. రథోత్సవం సందర్భంగా భక్తుల భద్రత, శాంతి భద్రతలు దృష్టిలో ఉంచుకుని మొత్తం 410 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తు నిమిత్తం నియమించడం జరిగిందన్నారు. ఇందులో ఒక అదనపు ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, 6 మంది సీఐలు, 16 మంది ఎస్ఐలు, 75 మంది ఏఎస్ఐ/హెచ్‌సీలు, 250 మంది పీసీలు మరియు 60 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన క్యూలైన్ల నిర్వహణ, ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేయడం జరిగిందన్నారు. జాతరకు సంబంధించి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయబడినందున, వాటి సాఫీగా రాకపోకల కోసం ప్రత్యేక ట్రాఫిక్ సూచనలు జారీ చేసి, ప్రతి చోట్ల ట్రాఫిక్ పోలీసులను నియమించడం జరిగిందన్నారు. అలాగే జేబుదొంగలు మరియు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో, జనసందోహం అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ సహకరించి, శాంతియుతంగా తేరు (రథోత్సవం) లో పాల్గొనాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి ఈ సందర్భంగా కోరారు.

## సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం - రాష్ట్ర డైరెక్టర్ యం.ఏ.సలీం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(విజన్ ఆంధ్ర): కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ యొక్క మూడవ రోజు ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో లింగాయపల్లి లో జరుగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం లో వాలంటీర్లు గ్రామపంచాయతీ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించి , రోడ్లు ఊడ్చి పరిశుభ్రత గూర్చి తెలియచేసారు. ఈ సందర్భంగా రెండవ సెషన్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ యం.ఏ.సలీం మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ ఆఫీసుల నుండి సమాచారాన్ని కోరే హక్కు ప్రతి పౌరుడు కలిగి ఉన్నారని, ఈ చట్టం బ్రహ్మాస్త్రం అని, తద్వారా జవాబుదారీతనం, బాధ్యతాయుత పాలన అందుతుందని , చట్టం గూర్చి వివరంగా వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మొక్క నాటి వాలంటీర్లకు అభినందన సర్టిఫికెట్ లు అందచేశారు. అలాగే సలహాదారులు భోనగిరి సద్గుణ రాజేశ్వర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం లేకపోతే పౌరుల హక్కులు ప్రమాదం లో పడిపోయేవని, చట్టాన్ని సక్రమ పద్ధతిలో వాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ యం.డి.తాహెర్ హుస్సేన్, డాక్టర్ వి. అశోక్,భాగ్యలక్ష్మి, జాముున,విజయ లక్ష్మి,పవిత్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

### రోడ్డు భద్రత జాతీయ వారోత్సవాలు
### జిల్లా రవాణా శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో స్కూల్ బస్సు మ్యాక్సీ క్యాబ్, క్యాబ్ ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పరిగి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని తెలిపారు. ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నెల రోజులపాటు ఉచితంగా కంటి వైద్య చికిత్సలు అందించబడునని అన్నారు. డ్రైవర్లు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే నానుడిని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరేంద్రనాయక్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిన గురుతర బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ ఎండి డాక్టర్ సారా రాజేందర్ పరిగి సీఐ శ్రీనివాస్ ఎస్సైమోహన్ కృష్ణ రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పుడమి తల్లికి హారం వృక్ష సంపద



సంగారెడ్డి, జనవరి 31: తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మదర్ ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. వృక్ష సంపద పుడమి తల్లి రక్షణ వంటిదని, వృక్షాలను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిని వృక్షాలు మానవ జీవన విధానంలో ఒక భాగమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి వృక్షాలను కాపాడుతామని జీవరాశి మొనగాడులో భాగస్వాముల మోగుతామని వాతావరణ కాలుష్యాన్ని తొలగించడానికి తమ వంతు కృషి చేస్తామని వృక్షా జంతువు జీవజాల మనుగడను కాపాడుతామని పుడమి తల్లి అభివృద్ధిలో భాగస్వాముల మవుతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. వృక్షాలు కూడమి తల్లికి హారము వంటివని ప్రకృతి పరిశుద్ధంగా ఉంటుందని ప్రకృతి అందాలు జంతు జీవరాశి కి ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపినారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, ఏకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ సోఫియా రాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి అధికారి, కళాశాల వివిధ విభాగ దిపతులు, అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుద్దెనపల్లి రైతుల ఆవేదన..

సైదాపూర్ : సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని రైతులు శనివారం హుజురాబాద్–హుస్నాబాద్ ప్రధాన రహదారి పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ మిడ్ మానేర్ నుంచి ఉపకాలువ ద్వారా పంటల సాగుకు విడుదల చేయవల్సిన సాగునీరు విడుదల చేయటం లేదని ఉపకాలువ మరమ్మత్తులు చేసి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వారం రోజుల్లో సాగునీరు అందేలా చూస్తానని హామి ఇవ్వటంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ సర్పంచ్ తాటిపల్లి యుగేందర్ రెడ్డి, చాడ ఆదిరెడ్డి, పర్కాల నారయణ, మాజీ ఉపసర్పంచ్ హరీష్, రైతులకు ఉన్నారు.

## ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు





నల్గొండ బ్యూరో జనవరి 31(విజన్ ఆంధ్ర): శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్లో మున్సిపల్ ఎన్నికల ప్రీసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పార్టీ ఆధారంగా జరుగుతాయని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పాటించిన విధంగానే అన్ని నియమ, నిబంధనలు ఈ ఎన్నికలలో సైతం వర్తిస్తాయన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ను పిఓలు జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని ,బ్యాలెట్ బాక్సుల సీలింగ్ ప్రక్రియను నియమ నిబంధనల ప్రకారం అనుసరించి చేయాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారుల డైరీని జాగ్రత్తగా రాయాలని ,రెండు కాపీలు సిద్ధం చేసుకోవాలని, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు చెక్ చేసుకోవడంతో పాటు ,ఓటర్లు బ్యాలెట్ పేపర్ తీసుకున్న తర్వాత తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేస్తున్నది లేనిది గమనించేందుకు ఒక ఏపీఓను నియమించాలని, పోలింగ్ కేంద్రంలోకి 5 గురు ఓటర్లను మించి అనుమతించవద్దని ,అంధులైన ఓటర్లకు సంబంధించి అనుమతించే సహాయకులు తప్పనిసరిగా 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్లో ఓటు వేసేందుకు ఇచ్చే మార్క్ తప్ప ఇతర ఏ వస్తువులు ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సిబ్బంది అందరూ సీరియస్ గా తీసుకోవాలని, ఎవరు తప్పులు చేయవద్దని ,నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఒకవేళ ఎవరైనా తప్పు చేస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ మాట్లాడుతూ పిఒ, ఏ పి ఓ లు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ,పిఓ డైరీ అన్ని ఖచ్చితంగా, జాగ్రత్తగా తప్పులు లేకుండా పూరించాలని ,అలాగే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బ్యాలెట్ పేపరే వచ్చింది లేనిది ఒకటికి రెండుసార్లు చూసుకోవాలని, ఎన్నికల సామాగ్రిని సైతం తనిఖీ చేసుకోవాలని, ఎన్నికల విధుల్లో తేడా వస్తే పివోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇచ్చిన అన్ని ఫారమ్స్ పూర్తిగా నింపాలని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పి ఓలకు ,ఏపీ ఓ లకు సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బిక్షపతి, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

**బీఎల్ఓలు తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాలి.**
**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**
**జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.**
**హాజరైన ఇంచార్జి కలెక్టర్ పమేలా సత్పతి.**







ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 31 (విజన్ ఆంధ్ర): ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాలని తద్వారా సత్వరమే మ్యాపింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ, తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరి పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను తర్వాతగతిన పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో వెళ్లి ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ లు రోజువారీగా చేపట్టి ప్రోజెని మ్యాపింగ్ వివరాలను తమకు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. బిఎల్ఓ లకు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎబిఎల్ఓ లు సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ లలో ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బూత్ లకు చెందిన బిఎల్ఓ లు అందరూ సమన్వయం చేసుకుంటే ఇబ్బందులు తొలుగుతాయని చెప్పారు. నిర్ణిత గడువులోగా ఈ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియలో తప్పులు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 2002 ఓటర్ లిస్టు ప్రకారం కొత్త ఓటర్ లిస్టు మ్యాపింగ్ త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ లో మ్యాపింగ్ కొంత పూర్తి చేయాల్సి ఉందని ఆ ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రత్యేకంగా బిఎల్వోలతో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ పై సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ అర్బన్ లో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎక్కడైతే మ్యాపింగ్ చేసుకోని వారు ఉంటారో వారిని వెంటనే మ్యాపింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. బి ఎల్ వో సూపర్వైజర్లు మ్యాపింగ్ తక్కువ ఉన్నచోట బీఎల్ఓ లతో కలిసి డోర్ టు డోర్ విజిట్ చేస్తూ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ లక్ష్యసాధనకు అధికారులంతా కలిసి కట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కుందారపు మహేష్ రమేష్ బాబు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం



శేరిలింగంపల్లి, జనవరి 31 (విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుల్మోహన్ పార్క్ నేతాజీ నగర్ లో శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో ఆలయ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీ లో తెల్లవారుజామున బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం విగ్నేశ్వర పూజలతో ప్రారంభమై హనుమాన్ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన వేద బ్రాహ్మణులు హోమం నిర్వహించారు. కాలనీవాసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు వేలాదిమంది హాజరై ప్రత్యేక పూజలు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్య్ర మం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఉరిటి వెంకటరావు, రాగం మల్లికార్జున్ యాదవ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, సురేందర్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆశనోళ్ళ వెంకటేష్ గౌడ్, కోశాధికారి రామేశ్వరం రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్ ముదిరాజ్, ఎం. సంతోష్ కురుమ, ఆర్ రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శిలు ఎం మహేష్ కురుమ, బుచ్చన్న, ఉప్పరి దయాసాగర్, కార్యనిర్వాహక కార్యదర్శిలు లావా చారి, యాదగిరి సాగర్, ఎం శ్రీను కురుమ, సాంబరాజు, కార్యవర్గ సభ్యులు పి. నర్సిరెడ్డి, సోమేశ్ రెడ్డి, డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలు

**కార్పొరేట్ కు దీటుగా మెరుగైన సేవ అందించాలి**
**ప్రజలంతా ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 31 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అధునాతనమైన వైద్య పరికరాలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శనివారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అధునాతన వైద్య పరికరాలను పరిశీలించారు. సిఎస్ఆర్ ఫండ్ కింద హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ కంపెనీ ఇటీవల రెండు కోట్ల ముప్పై లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను అందజేసింది వీటిలో ఎక్సరే 500 ఎంఎ యూనిట్ ఏడోనిస్ కంపెనీ.. అదేవిధంగా లాప్రోస్కోపీ పరికరాలు స్మిత్ నెఫ్యూ అడ్వాన్స్ టెక్నాలజీ.. డాప్లర్ అల్ట్రాసౌండ్ మిషన్ లాజిక్ ఈ, జిఈ హెల్త్ కంపెనీకి చెందిన అత్యాదునిక వైద్య పరకారాలు సమకూర్చింది. శనివారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హిందుస్థాన్ ఏరోనాటటిక్స్ లిమిటెడ్, అవియోనిక్స్ డివిజన్ వారి పెద్ద మనసుతో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందాలనే సంకల్పంతో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి అధునాతన వైద్య పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. తద్వారా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతాయని ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్పొరేటు ప్రైవేటు ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వాసుపత్రిలో ప్రస్తుతం సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధునాతన వైద్య పరికరాలతో అనేక సర్జరీలతో పాటు అత్యుత్తమ వైద్య సేవలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ నవీనా ఆస్పత్రి డిప్యూటీ సూపరిండెంట్ ఉదయ్ ఆదిత్య పలువురు వైద్య నిపుణులు డాక్టర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి తాత్కాలికంగా రద్దు - కలెక్టర్ ఇలా త్రిపాఠి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ఇంచార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు, ప్రజల సమస్యలు ఫిర్యాదుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం ఉండదని , ప్రజలు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 2వ తేదీన ఐ డి ఓ సి లోని 25 వ రూమ్ నెంబర్ లో దరఖాస్తులను సమర్పించవచ్చునని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఇంచార్జ్ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నామినేషన్ పత్రాల పరిశీలనలో పోలీస్ బందోబస్తు

### -పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల పనుల్లో భాగంగా శనివారం నామినేషన్ పత్రాల పరిశీలన సమయంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. బందొబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. నామినేషన్ పత్రాల పరిశీలన ప్రక్రియలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని, అలాగే ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్ కు తరలివెళ్లిన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు

సంగారెడ్డి జిల్లా, జనవరి 31 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. శనివారం దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్విజిట్ ఎక్స్‌పోజర్ విజిట్ జీహెచ్ఎంసీ తీసుకెళ్ళింది. ప్రతి సర్కిల్ నుంచి ముగ్గురు చొప్పున సుమారు 180 మందిని 6 బస్సుల ద్వారా ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ సందర్శనకు జీహెచ్ఎంసీ అధికారులు తీసుకెళ్లనున్నారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ విజిట్ కొనసాగుంది. ఈ విజిట్ ద్వారా ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని జీహెచ్ఎంసీ పరిచయం చేయనుంది. చాలా మంది పిల్లలు తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ–సెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగించేలా జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకెళుతుండడం పట్ల జిహెచ్ఎంసిని పలువురు ప్రశంసిస్తున్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ. పరితోష్ పంకజ్



సంగారెడ్డి జిల్లా, జనవరి 31, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా



నిజామాబాద్, జనవరి 31 : (విజన్ ఆంధ్ర )మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని. తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర): జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం నిర్విరామంగా పోరాటం చేస్తాం

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య
- అట్టహాసంగా మహబూబ్ నగర్ జిల్లా నాలుగవ మహాసభలు
- తెలంగాణ వాదాన్ని కాంగ్రెస్ గళాన్ని ప్రపంచానికి చాటింది జర్నలిస్టు యోధులే
- జర్నలిస్టుల సమస్యల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయిస్తా
- మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్
- అనారోగ్య సమస్యలతో బాధపడే జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తాం
- సుశ్రుత ప్రజా వైద్యశాల ఎం.డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి
- జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన వివిధ పత్రికల మీడియా ఛానల్స్ జర్నలిస్టులు
- సీనియర్ జర్నలిస్టులకు ఘనంగా సన్మానం




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 (విజన్ ఆంధ్ర ): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా ఉద్యమిస్తామని, జర్నలిస్టుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని టి.డబ్ల్యూ.జె.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు డా. బండి విజయ్ కుమార్ , సీనియర్ జర్నలిస్ట్ మంగళగిరి యాదగిరి, ఏముల నర్సింహులు, రఫీ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వివి కన్వెన్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు వాకిటి అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా 4వ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనదని, అయినప్పటికీ వారి సమస్యలను పాలక వర్గాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 80 గజాల స్థలం కోసం జర్నలిస్టులు 30 ఏళ్లుగా నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులపై 360 డిగ్రీల విచారణ అనేది ఎంత వరకు సమంజసమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. జర్నలిస్టుల పట్ల పాలకుల తీరు శోచనీయమని విమర్శించారు.

జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లు : రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,
జర్నలిస్టులకు నివాస స్థలాల కేటాయింపులో న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. హక్కుల కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఉచిత వైద్యం, పరీక్షలు అందిస్తాం: సుశృత హాస్పిటల్ ఎండీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు, సుశ్రుత పీపుల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచితంగా రక్త పరీక్షలు ఉచిత బిపి షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే జర్నలిస్టు కుటుంబాలకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల విధులు ఒత్తిడితో కూడుకున్నవని, ఈ వృత్తిలో ఉన్న వాళ్లకు షుగర్ , బీపీ రావడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కొందరు సీనియర్ జర్నలిస్టుల కోరిక మేరకు తన ఆసుపత్రిలో జర్నలిస్టుల కుటుంబాలకు ప్రతి నెల ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మెడిసిన్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్ గళాన్ని ప్రంచానికి చాటింది జర్నలిస్టు యోధులే
డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

ఈ కార్యక్రమానికి హాజరైన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని కాంగ్రెస్ గలన్ని ప్రపంచానికి చాటింది జర్నలిస్టు యోధులైనని తెలిపారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అవసరమైతే ముఖ్యమంత్రిని కల్పించేందుకు సిద్ధమని హామీ ఇచ్చారు .పి సి సి జనరల్ సెక్రటరీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు 10 లక్షల మేర ఆరోగ్య భీమా అందుతున్నదని తెలిపారు. తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి ఏ విధంగా జర్నలిస్టులకు అండదండగా ఉన్నారో తాను అదే విధంగా జర్నలిస్టులను తన కుటుంబ సభ్యుల చూసుకుంటారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తనది గోల్డ్ స్పూన్ జీవితం కాదని అట్టడుగు స్థాయి నుండి వచ్చిన తనకు జర్నలిస్టు కుటుంబాల స్థితిగతులు తెలుసని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల డిమాండ్లపై చర్చిస్తుందని, తమ ప్రభుత్వ హయాంలో అమలు అయ్యే అవకాశం ఉందన్నారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక: ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాకిటి అశోక్ కుమార్ (మన ఉదయం బ్యూరో), వర్కింగ్ ప్రెసిడెంట్గా గండిటి నరసింహులు (ప్రజా దర్బార్), ఉపాధ్యక్షులుగా పానుగంటి సురేందర్ (నిజాయితీ పత్రిక బ్యూరో), హరి ప్రసాద్, సుకుమార్, ప్రధాన కార్యదర్శిగా మొలకలపల్లి గోపాల్ మహారాజ్, సహాయ కార్యదర్శులుగా ఎం. దాసు, ఖాజా మైనుద్దీన్, అశోక్ కుమార్, కోశాధికారిగా ఏముల నరసింహులు, రాష్ట్ర కమిటీ సభ్యులుగా మంగళగిరి యాదగిరి, బండి విజయకుమార్ , ఎండి రఫీ, జాతీయ కమిటీ సభ్యులుగా పసుపుల శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు ఎండి, మోయిస్, ఈసీ మెంబర్స్ గా కొమ్ము దామోదర్, జంగం దిలీప్ కుమార్, రఘు, కృష్ణ , గోపాల్ యాదవ్ , చందు, మేకల శ్రీనివాస్, అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రమాకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎల్. నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, కుడితాడి బాబురావు వల్లాల జగన్ తన్నీరు శ్రీనివాస్ ఉమామహేశ్వరరావు పద్మనాభరావు మహిళా జర్నలిస్టులు సాజిదా సికిందర్ సంధ్య తదితరులతో పాటు ఈ జిల్లా మహాసభలో దేవరకద్ర, జడ్చర్ల, మహబూబ్ నగర్ నియోజక వర్గ మండలాల టి.డబ్ల్యూ.జె.ఎఫ్ నాయకులు, వివిధ పత్రికలు, చానల్ల జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 25 ఏళ్ల పాటు జర్నలిజం వృత్తి జీవితాన్ని పూర్తిచేసిన సీనియర్ జర్నలిస్టులను గుర్తించి మెమెంటోలు శాలువాలతో ఘనంగా సత్కరించారు

## పోలింగ్ నిర్వహణ బాధ్యతతో నిర్వర్తించాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర): ఎన్నికల పోలింగ్ లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, బాధ్యతతో పనిచేసి మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే శిక్షకులను అడిగి పరిష్కరించుకోవాలని సూచించారు. హ్యాండ్బుకు క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వర్తించాలన్నారు. ఎలక్ట్రోరల్ ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థులు రాజకీయ పార్టీల గుర్తులతో పోటీ చేస్తున్నందున అధికారులు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా జాగ్రత్తగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమేనని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉండి ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించి విజయవంతం చేసినట్లే, మున్సిపల్ ఎన్నికల్లో కూడా సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులకు పిలుపునిచ్చారు. అంతకుముందు మాస్టర్ శిక్షకులు పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రమేష్ బాబు, శిక్షకులు, పాల్గొన్నారు.

## తహసిల్దార్ జాకీర్ అలీ సేవలు రెవెన్యూ శాఖకు స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




తెలకపల్లి, జనవరి 31 (విజన్ ఆంధ్ర)తహసిల్దార్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన జాకీర్ అలీ రెవెన్యూ శాఖలో ప్రజలకు నిర్విరామంగా, సుదీర్ఘకాలంగా అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం తెలకపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జాకీర్ అలీ పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రజలు జాకీర్ అలీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనివార్యమని, అయితే రెవెన్యూ శాఖలో సుమారు 40 సంవత్సరాల పాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించి ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో 20 సంవత్సరాలు, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో 10 సంవత్సరాల పాటు కలెక్టరేట్ ఏవోగా, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్‌గా వివిధ హోదాల్లో జాకీర్ అలీ విశేష సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా కలెక్టరేట్‌లో పనిచేసిన కాలంలో వివిధ ఎన్నికల నిర్వహణతో పాటు కోర్టు కేసులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసినప్పటికీ ఎలాంటి ఆరోపణలు లేకుండా మచ్చలేని సేవలందించడం జాకీర్ అలీని శాఖకు ఆదర్శంగా నిలిపిందన్నారు. తెలకపల్లి తాహసిల్దార్‌గా ఏడాదిన్నర కాలంగా పనిచేసిన సమయంలో మండలం నుంచి ఒక్క చిన్న ఫిర్యాదు కూడా తన దృష్టికి రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. జాకీర్ అలీ అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రిటైర్మెంట్ రిలీవింగ్ ప్రొసీడింగ్స్‌ను కలెక్టర్ అందజేశారు. అనంతరం జాకీర్ అలీ ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ సురేష్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ తహసిల్దార్ తబితారాణి, స్టేట్ గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ఖాజా మైనుద్దీన్, జాకీర్ అలీ కుటుంబ సభ్యులు, ఇతర అధికారులు రెవిన్యూ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ నారాయణ



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాలలో శనివారం ప్రథమ సంవత్సరపు విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ హాజరైనారు. విశిష్టాతిథులుగా ఇంటర్మీడియట్ జోగులాంబ గద్వాల జిల్లా విద్యాధికారి యం.హృదయ రాజు, బాలికల కళాశాల ప్రధాన చాలు శ్రీకృష్ణ విచ్చేసినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అయిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తప్పక రాణిస్తారు, వారికి చదువు తోపాటు సమాజం పట్ల పూర్తిగా అవగాహన ఉంటుంది. అందుకే అన్ని రంగాలలో రాణిస్తూ ఉంటారు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు వెనుకబడిన తరగతులు, నిరుపేద కుటుంబం నుంచి ఎక్కువగా కళాశాలకు వస్తుంటారు. మనందరికీ కూడా చదువుతోపాటు సమాజం మీద పూర్తిగా అవగాహన ఉంటుందని తెలిపారు.నేను ఇక్కడ ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు గాని ఎక్కువగా ప్రభుత్వ కళాశాలలోనే చదువుకొని రాణించి ఈ స్థాయిలో ఉన్నారు. కనుక ప్రతి విద్యార్థి కూడా అందరిని ఆదర్శంగా తీసుకొని ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చక్కగా చదువుకొని చక్కటి ఫలితాలు సాధిస్తారని ఆశిస్తున్నాను. జీవితంలో ప్రతి అనుభవాన్ని ఒక పాఠంగా నేర్చుకొని చదువులో రాణిస్తూ అత్యధిక మార్కులు సాధించి మన కళాశాలకు, జోగులాంబ గద్వాల జిల్లాకు అధ్యాపకులకు మీ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. విశిష్ట అతిథిగా విచ్చేసిన జోగులాంబ జిల్లా విద్యాధికారి ఎం. హృదయరాజు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు విద్యార్థులకు కల్పించింది కనుక ఆ సదుపాలని సద్వినియం చేసుకొని విద్యార్థులు చక్కగా రాణించి చక్కటి ఫలితాలు తేవాలని కోరినారు. తర్వాత కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ద్వితీయ సంవత్సరం విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరన్న సార్ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎంసి బండ్ల దేవేందర్ రెడ్డి, గండి చెరువు శేఖర్ ,బోరవెల్లి పవన్ కుమార్, కలీముల్లా, సృజన మేడం, గీతా, చిదిరి బాలకృష్ణ , సుతారి గోపి, ఎస్.నరసింహులు, సామల వెంకటేష్, బోయ బాలకృష్ణ, మల్లికార్జున్, రవిశంకర్, శిరీష, వీరేశం, శ్రీమతిఅంజనమ్మ,, సుజాత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ నాయకుల చేరికలు



మంచిర్యాల ప్రతినిధి జనవరి 31,(విజన్ ఆంధ్ర): మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 55, 56 వ డివిజన్ లకు చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పానగంటి శ్రీనివాస్ రమాదేవి,జెట్టి చరణ్ దాస్, జెట్టి శంకర్ శనివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్ల శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నియోజకవర్గం లో మెడికల్ కాలేజీ,సూపర్ స్పెషలిటీ అసుపత్రి, నర్సింగ్ కళాశాల, క్రీడామైదానం, ఇండస్ట్రీయల్ పార్క్ తదితర అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఇవే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అండగా నిలబడతామని అన్నారు. వీరితో పాటు మరికొంత మంది నాయకులు పార్టీలో చేరారు.

## అక్రమార్కులకు అండగా సర్కిల్ 49 టౌన్ ప్లానింగ్?

**కొండాపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా భారీ షెడ్డు నిర్మాణం!**

**అంధకారంలో టౌన్ ప్లానింగ్ శాఖ.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న సర్కిల్ 49 అధికారులు.**

**నోటీసులకే పరిమితమైన చర్యలు అక్రమ నిర్మాణం పూర్తయ్యేలా లోపాయికారీ సహకారం?**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.. స్థానికుల ఆగ్రహం.**




శేరిలింగంపల్లి.జనవరి 31: విజన్ ఆంధ్ర ప్రతినిధి ( యస్.విజయ్ కుమార్): హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌కు ఆనుకుని ఉన్న కొండాపూర్ రాజరాజేశ్వరీ నగర్ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. చట్టాలను చుట్టచుట్టుకుని, నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న ఒక భారీ షెడ్డు నిర్మాణం ఇప్పుడు స్థానికంగా సంచలనంగా మారింది. ఇంత జరుగుతున్నా, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన సర్కిల్ 49 టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అంధకారంలో ఉండటం పలు అనుమానాలకు దారితీస్తోంది. రాజరాజేశ్వరీ నగర్‌లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా భారీ షెడ్డు నిర్మాణం శరవేగంగా సాగుతోంది. సాధారణంగా చిన్న ఇంటి నిర్మాణానికే వందల ప్రశ్నలు వేసే టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం జరుగుతున్నా కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న మర్మమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యపు విధులే అక్రమార్కులకు వరంగా మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు అందినప్పుడు కేవలం మొక్కుబడి నోటీసులు జారీ చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణం ఆరంభంలో నోటీసులు ఇవ్వడం, ఆ తర్వాత దాని వైపు చూడకపోవడం అధికారులకు అలవాటుగా మారింది. నోటీసుల పేరుతో కాలం వెళ్లదీస్తూ, నిర్మాణం పూర్తయ్యే వరకు యజమానులకు సమయం ఇస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిర్మాణం పూర్తయ్యాక "అన్నీ అయిపోయాయి, ఇప్పుడు మేము ఏం చేయలేం" అనే పాత పద్ధతిని ఇక్కడ కూడా అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి : ఎటువంటి అనుమతులు లేకుండా, భారీ విస్తీర్ణంలో జరుగుతున్న ఈ నిర్మాణం వల్ల జీహెచ్ఎంసీ ఖజానాకు రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది కుమ్మక్కు కావడం వల్లే ప్రభుత్వానికి ఈ నష్టం వాటిల్లుతోందని పౌర సమాజం వాపోతోంది.

చర్యలు ఉంటాయా.. ఉండవా : అక్రమదారుల ఆగడాలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "అధికారులు అక్రమార్కుల జేబులు నింపుకుంటున్నారా? లేక నిజంగానే వారికి ఈ నిర్మాణం కనిపించడం లేదా?" అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సర్కిల్ 49 టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై విచారణ జరిపి, ఆ అక్రమ షెడ్డును తక్షణమే కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# సైబరాబాద్‌లో పోలీస్ అధికారుల పదవీ విరమణ



శేరిలింగంపల్లి. జనవరి 31 (విజన్ ఆంధ్ర): గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ఆడిటోరియంలో 31.01.2026న జరిగిన పదవీ విరమణ చేసిన నలుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈరోజు పదవీ విరమణ చేసిన వారిలో.. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విట్టల్ జాదవ్, కెపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ నజీర్ మియా, చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. కిష్టయ్య, మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహమ్మద్ అయూబ్ ఖాన్ లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రిటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేస్తున్న అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. విధి నిర్వహణలో వారికి వెన్నుదన్నుగా నిలిచిన పోలీసు కుటుంబసభ్యుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎంతో మందికి న్యాయం చేశామన్న సంతృప్తితో పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అలాగే పోలీస్ శాఖకు ఎప్పుడు అవసరమైతే తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏఓ అడ్మిన్ జ్యోతి మణి, ఏఏఓ అకౌంట్స్ శ్రీనివాసరావు , ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.





## రామచంద్రారెడ్డిని పరామర్శించిన డీసీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



అట్లూరు,జనవరి 31 (విజన్ ఆంధ్ర) అట్లూరు గ్రామానికి చెందిన బోవిల్ల రామచంద్రారెడ్డి కి కాలు విరిగి శస్త్రశకిస్త అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి రామచంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, బోబిళ్ళ నరసింహారెడ్డి, ఎంపీటీసీ చిన్నమట్టి ఈశ్వర్ రెడ్డి, తపాలా వెంకటేష్, లక్ష్మీ నరసింహారెడ్డి, హరి రెడ్డి వెంకయ్య ,అట్లూరు సంజీవ్, దేవర బాలకృష్ణ దేవర కిట్టయ్య దేవర వెంకటరమణ, బోవిల్లా చెంచు రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన రితీష్ రెడ్డి



బద్వేలు, జనవరి 31 (విజన్ ఆంధ్ర) గోపవరం మండలం బేతాయ పల్లె పంచాయతీ లోని చిన్నపోలు పల్లె గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను బద్వేలు నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి పంపిణీ చేశారు అనంతరం రితీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ముందు రోజు శనివారం పెన్షన్లు స్వయంగా పంపిణీ చేస్తు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపవరం జడ్పిటిసి కలువాయి జయరాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రామ మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కొండయ్య, రామ సుబ్బారెడ్డి, మాజీమండల పార్టీ ఎల్లారెడ్డి, శంకర్ రెడ్డి,లగ్గా రమ ణయ్య, ఎరుకల రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా ప్రజావాణి రద్దు

### - జిల్లా కలెక్టర్ రాజార్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తామని, కోడ్ ముగిసిన వెంటనే యథావిధిగా తిరిగి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజా ప్రభుత్వ సంక్షేమమే మా బలం

### – 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నడిమొల్ల శంకర్ విస్తృత ప్రచారం



చేవెళ్ల,జనవరి 31 (విజన్ ఆంధ్ర): ప్రజా ప్రభుత్వ హయాంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేర్చడమే నా లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నడిమొల్ల శంకర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ 10వ వార్డులో శనివారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలును ఓటర్లకు వివరించారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నిర్వహించిన ఈ ప్రచారంలో ఆయన గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలను కలిసి, తనకు అవకాశం ఇస్తే వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్య సమస్యల పరిష్కారంతో పాటు ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం, మద్దతుతోనే 10వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలమని పేర్కొంటూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని నడిమొల్ల శంకర్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (విజన్ ఆంధ్ర) రానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో అకడమిక్ రివ్యూ, పరీక్షల సన్నాహక సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలని, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందు బాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో, వెనుకబడిన విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యాశాఖ రూపొందించిన 25 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ను అమలు చేయాలన్నారురు. గత పరీక్షల ఫలితాల ఆధారంగా విద్యార్థులను వర్గీకరించి, వారికి కనీస అభ్యాస సామగ్రిని అందిస్తూ 'గన్ షాట్' ప్రశ్నలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వలన్నారు ప్రతిరోజూ సబ్జెక్టుల వారీగా స్లిప్ టెస్టులు నిర్వహించడంతో పాటు, ఫైనల్ పరీక్షా వాతావరణాన్ని ప్రతిబింబించేలా మూడు పూర్తి స్థాయి గ్రాండ్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల లోపాలను సరిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి, ఆత్మవిశ్వాసంతో సిద్ధమయ్యేలా కళాశాలల్లో కౌన్సెలింగ్ సెషన్లు, ప్రేరణాత్మక తరగతులు నిర్వహించాలని వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జె. గణేష్ కుమార్, సంక్షేమ శాఖల అధికారులు రాజలింగం, సునీత, కలీం, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో విజన్ ఆంధ్ర ముందుండాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జనవరి31( విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యల పరిష్కారంలో విజన్ ఆంధ్ర విలేకరులు ముందుండాలని, విజన్ ఆంధ్ర యాజమాన్యానికి అన్నివేళలా అండగా ఉంటామని ఆయన అన్నారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో 2026 విజన్ ఆంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజన్ ఆంధ్ర యజమాన్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వార్తలు వెలికితీయడంలో ముందుండాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర నిజామాబాద్ ఇంచార్జ్ పబ్బు భూమేష్, బిజెపి సీనియర్ కార్యకర్త అంత రెడ్డి హరీష్ రెడ్డి పాల్గొన్నారు.


# అందుబాటులోకి మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్

**జిల్లాలో ప్రయోగాత్మక అమలుకు శ్రీకారం**

**మ్యానువల్ విధానానికి ఇకపై చెల్లుచీటీ**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక కేటాయింపు**




నిజామాబాద్, జనవరి 31 :( విజన్ ఆంధ్ర) ఇసుక అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ విధానాన్ని నిజామాబాద్ జిల్లాలో అందుబాటులోకి తెచ్చామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మైనింగ్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఈ నూతన విధానం అమలుకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ, ఇక నుండి పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లాలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినందున, పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఇసుక అవసరమైన వారందరూ ఆన్లైన్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారా ఆన్‌లైన్ లో ఇసుక బుకింగ్ విధానం వల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు మరింత పారదర్శకంగా, నేరుగా ఇసుక అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం లబ్దిదారులకు ఉచితంగా ఇసుకను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక లోడింగ్, విలేజ్ ఫండ్ కింద ఒక ఇసుక ట్రాక్టర్ లోడ్ కు కేవలం 612 రూపాయలను మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర గృహ నిర్మాణదారులు, ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుక కోసం 1173 రూపాయలు చెల్లించాలన్నారు. ఆన్లైన్ లోనే యూ.పీ.ఐ పేమెంట్ చేయాలని సూచించారు. అయితే ఇసుక తరలింపు కోసం వినియోగదారులే ట్రాక్టర్ వాహనాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న వినియోగదారులు ప్లేస్టోర్ నుండి మన ఇసుక వాహనం యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని నేరుగా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. ఆ వివరాలు పంచాయతీ కార్యదర్శికి చేరుతాయని, ఆయన వాటిని పరిశీలించి తహసిల్దార్ కు ఫార్వార్డ్ చేస్తారని అన్నారు. ఇసుక పరిమాణంకు అనుగుణంగా యూపీఐ ద్వారా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం డిజిటల్ విధానంలో క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు లేని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శులని సంప్రదించి వారి లాగిన్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యానువల్ రసీదులు, అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు. ఇసుకను ట్రాక్టర్ ద్వారానే తీసుకెళ్లెందుకు అనుమతించాలని, టిప్పర్లు, లారీలు వంటి వాహనాలకు అనుమతి లేదని అన్నారు. అదేవిధంగా ఇసుక రీచ్ లలో కూడా జే.సీ.బీలు, డోజర్లు వంటి యంత్రాలను వినియోగించకూడదని, కూలీల ద్వారానే ట్రాక్టర్ ట్రాలీలో నిర్ణీత పరిమాణం మేరకు ఇసుక లోడింగ్ చేయాలని సూచించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు కోసం జిల్లాను ఎంపిక చేసినందున అధికారులు నిబద్ధతతో పనిచేసి నూటికి నూరు శాతం విజయవంతం అయ్యేలా చొరవ చూపాలన్నారు. తహశీల్దార్లు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని, ఆర్డీవోలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మైనింగ్ శాఖ ఏ.డీ జి.సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా బొగ్గు కాల్చితే చర్యలు

### -డిఆర్ఓ దామోదర్ రెడ్డి

అనంతపురం జనవరి 31 (విజన్ ఆంధ్ర): కళ్యాణదుర్గం అటవీశాఖ రేంజ్ పరిధిలో బొగ్గు కాల్చే వ్యక్తులు తప్పకుండా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన తర్వాతనే అధికారులు కేటాయించిన ప్రాంతంలోనే బొగ్గు కాల్చుకునే అవకాశం ఉంటుందని కళ్యాణదుర్గం అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. అనుమతి లేకుండా బొగ్గు కాల్చే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపుతామని డిఆర్వో హెచ్చరించారు. సిబ్బంది కూడా వారికి కేటాయించిన ప్రాంతాలలో అక్రమంగా బొగ్గు కాల్చే స్తావరాలపై నిఘా ఉంచి వాటిని వెంటనే అడ్డుకోవాలని దామోదర్ రెడ్డి ఆదేశించారు.

## క్రీడలపై ఆసక్తి కనబర్చాలి

### - మండల విద్యాధికారి పురందాస్



చేవెళ్ల,జనవరి 31 (విజన్ ఆంధ్ర) విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి కనబర్చాలని మండల విద్యాధికారి పురందాస్ పేర్కొన్నారు. చేవెళ్ల మండల పరిధి చన్‌వెల్లి ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ 2025–26 మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో పురందాస్, చన్‌వెల్లి గ్రామ సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల ఎస్ఐ వనం శిరీషలు హాజరైన విన్నర్ టీంలకు మెడల్స్, షీల్డ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి పురందాస్ మాట్లాడుతూ... గ్రామీణ క్రీడాకారులు, విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఇది చక్కని అవకాశమని, ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణిస్తూ ముందుకు సాగితే ఆరోగ్యంతోపాటు మంచి గుర్తింపు, ప్రత్యేక స్థానాన్ని పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు, సీఆర్‌పీలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రిసైడింగ్ అధికారులు నియమ నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఫిబ్రవరి, 11న జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రిసైడింగ్ అధికారులకు శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్ లను అడిగి నివృత్తి చేసుకోవాలని ఎన్నికల రోజున ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారమే జాగ్రత్తగా నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజున పోలింగ్ సిబ్బంది ఖచ్చితంగా కేటాయించిన పోలింగ్ కేంద్రంలోనే రాత్రి బస చేయాలని సూచించారు. టెండర్ ఓటు పై ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ చాలా జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు తమ వెంట ఖచ్చితంగా గుర్తింపు కార్డు తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు ఖచ్చితంగా వెంట తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు రాజకీయ. పార్టీల గుర్తులతో జరుగుతున్నందున ఎన్నికల సిబ్బంది చాలా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. శిక్షణ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, మున్సిపల్ డి. ఈ మహమ్మద్ యూసఫ్, డీపీఓ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలోకి జోరుగా చేరికలు.. కండువా కప్పి ఆహ్వానించిన జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మహిళలు, నాయకులు, కార్యకర్తలు శనివారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గులాబీ గూటికి చేరారు. పట్టణంలోని 48వ వార్డు నుంచి బొమ్మిడి అశోక్, చెనగాని అంజమ్మ, సల్మా మస్తాన్, కాలరాం, దొండ శ్రీను, మేకల వెంకన్న, నిరంజన్, షేక్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో సుమారు 110 మంది పార్టీలో చేరారు. అలాగే 26వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్ సుమారు 40 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి దీ=ూ పార్టీలోకి వచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, దీ=ూ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ రాంచందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి
## జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర): జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులు, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ అంశాలపై ఎస్పీ సమీక్షించారు. అలాగే ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పురపాలిక ఎన్నికలను పూర్తిగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై అందుబాటులో ఉండాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని తెలిపారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలి అని తెలిపారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధితులకు అందించాలన్నారు. సైబర్ నేరాల



బారిన పడకుండా ప్రజలకు తరచూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు.మండల కేంద్రాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, మద్యం సేవించి రాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠినంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని, ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహనతో ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. అంతేకాకుండా ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా, శాంతియుతంగా నిర్వహించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులు ఎలాంటి అడ్డంకులు లేకుండా అమలయ్యేలా చూడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ సందర్భమై పురపాలిక ఎన్నికలను 100 శాతం శాంతియుతంగా నిర్వహించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా ఎన్నికల సమయంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (యంసిసి) ఉల్లంఘనలపై కఠినంగా చర్యలు తీసుకోవడం, ఓటర్లను బెదిరింపులు, ప్రలోభాల నుండి రక్షించి స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడం, సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు, సున్నిత వార్డుల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు. నగదు, మద్యం, మత్తుపదార్థాల అక్రమ పంపిణీ, రవాణాను అడ్డుకోవడం. రౌడీషీటర్లు, కలహప్రియులపై నిఘా, ముందస్తుగా బైండోవర్ చర్యలు తీసుకొని ఎన్నికల ప్రశాంతతను కాపాడటం, పోలింగ్ కేంద్రాల్లో భద్రత కల్పించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడటం వంటి అంశాలపై జిల్లా ఎస్పీ సూచనలు ఇవ్వడమైనది. ఓటింగ్ అనంతర భద్రత, కౌంటింగ్ కేంద్రాలు, ఫలితాల ప్రకటన సమయంలో కూడా పూర్తి భద్రత ఏర్పాటు పై అదికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, వి. ప్రదీప్ కుమార్, టాటా బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, అలాగే అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, జిల్లా కార్యాలయ ఎస్సైలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం డిఎస్పి ని సన్మానించిన టైక్వాండో అసోసియేషన్ సభ్యులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 31 (విజన్ ఆంధ్ర): కొత్తగూడెం డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్ ఆదినారాయణను శనివారం టైక్వాండో జిల్లా కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇనీగాల మొగిలి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. గతంలో కొత్తగూడెం త్రీ టౌన్ సీఐగా పనిచేసిన అనుభవంతో పోలీస్ శాఖలో మంచి గుర్తింపు మంచి పేరు తెచ్చుకున్నారని అదే తరహాలో సేవలందించాలని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో అనేకమంది క్రీడాకారులు ఉన్నారని క్రీడలు అంటే తనకు మక్కువ అని క్రీడాకారులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ప్రధానంగా యువత క్రీడల్లో రాణించాలని మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని శారీరక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో రాణించి జిల్లా ఖ్యాతిని ఇనుముడింప జేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో అసోసియేషన్ సభ్యులు సిహెచ్ రెడ్డి దొంగ రమేష్ అడ్వకేట్ ఉప్పరి శ్రీనివాసరావు వేలేటి వెంకటేశ్వర్లు కొడగాని మహేష్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కల సాగుతో లాభాలు : రైతులతో సీఈవో చంద్రశేఖర్ ముఖాముఖి



జమ్మలమడుగు, జనవరి 31 (విజన్ ఆంధ్ర):ఔషధ మొక్కల పెంపకం లాభదాయకమైన వ్యవసాయమని ఏపీ ఔషధ మొక్కలు, సుగంధద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈఓ) ఆవుల చంద్రశేఖర్ అన్నారు. ఇది తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఇస్తుందన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కడప జిల్లా జమ్మలమడుగు ప్రాంతంలో పలువురు రైతులతో సీఈవో ముఖాముఖి నిర్వహించారు. జమ్మలమడుగు లోని రిపబ్లిక్ క్లబ్ లో జమ్మలమడుగు శాసనసభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి సూచనల మేరకు, ఔషధ మొక్కల గురించి సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సి.నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నాగేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున,రామాంజినేయుల రెడ్డి, శివ నారాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి జయసింహా రెడ్డి, సహకార సంఘం ఛైర్మెన్ పురుషోత్తం రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఎడి ఏ కె.రామ మోహన్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు ఒంటేరు శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గములోని 250 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవుల చంద్రశేఖర్ మాట్లాడారు. ముఖ్యంగా తులసి, అలోవెరా (కలబంద), అశ్వగంధ వంటి మూలికలు సాగుకు అనుకూలమన్నారు. నీరు నిలవని నేలలు, సేంద్రియ ఎరువులు, క్రమబద్ధమైన నీటిపారుదల, మార్కెటింగ్ పరిజ్ఞానం ద్వారా ఈ సాగులో అద్భుతమైన ఫలితాలను పొందవచ్చన్నారు. ముఖ్యమైన ఔషధ మొక్కల పెంపకం సాగు విధానాన్ని ఆయన వివరించారు. నీరు నిలవని నేలలు ఔషధ మొక్కల సాగుకు ఎంతో అనుకూలమన్నారు. నాటే విధానంలో 15-18 సెం.మీ వెడల్పు, 19.5-20 సెం.మీ ఎత్తు ఉన్న బ్యాగులలో నర్సరీ కంపోస్ట్, ఎరువును 3:1 నిష్పత్తిలో నింపాలన్నారు. వరుసల మధ్య 45-60 సెం.మీ దూరం పాటించాలని సూచించారు. తులసి, అశ్వగంధ, అలోవెరా, వేప, నేలవాము, రణపాల, అమృతవల్లి (తిప్పతీగ), వస, కిత్తనార వంటివి వున్నాయన్నారు. నీటి సౌకర్యం ఉంటే ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ముఖ్యంగా ఆకుకూరల తరహాలో నీరు అందించాలన్నారు. నేరుగా విత్తనాలు చల్లడం లేదా కొమ్మల ద్వారా మొక్కలను పెంచవచ్చన్నారు. పోషణకు సేంద్రియ పద్ధతులు, కంపోస్ట్ ఎరువులు నేల సారాన్ని, మొక్క ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. అశ్వగంధ, పసుపు, అల్లం, కలబంద వంటి వాటికి మంచి మార్కెట్ వుందన్నారు. ఔషధ మొక్కల సాగుతో అనేక లాభాలున్నాయన్నారు. స్వల్ప పెట్టుబడితో, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. చాలా మొక్కలు తక్కువ నీటితో, కరువు పరిస్థితులను తట్టుకుని పెరుగుతాయని వివరించారు. ఈ మొక్కలను ఆయుర్వేద, యూనానీ, అల్లోపతి మందుల తయారీలో ఉపయోగిస్తారన్నారు. ప్రభుత్వాల నుంచి జాతీయ, రాష్ట్ర మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ ద్వారా సాగుకు అవసరమైన ప్రోత్సాహం అందుతుందన్నారు. ప్రత్యేక శిక్షణ కూడా పొందవచ్చన్నారు. ఔషదమొక్కలు పెంచేటప్పుడు నాణ్యమైన విత్తనాలు, ఆరోగ్యకరమైన మొక్కలను,ఎంచుకోవాలన్నారు. మొక్కల సాగు, కోత సమయాల్లో అవగాహన ఉండాలన్నారు. సేంద్రియ పద్ధతులను పాటించడం వల్ల నేల సారం పెరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన
### సీఐ శివ శంకర్

నారాయణపేట (మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 31 (విజన్ ఆంధ్ర): నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా అధికారుల బృందం పట్టణ కేంద్రంలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలనలు నిర్వహించినట్లు నారాయణపేట సీఐ శివ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న బ్లాక్ స్పాట్స్ మరియు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను సమీక్షించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఓవర్ స్పీడింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, రోడ్డు వెడల్పు లోపం, స్పీడ్ బ్రేకర్ల లేమి, సరైన సైన్ బోర్డులు లేకపోవడం, రోడ్డు పై పార్కింగ్ వంటి అంశాలపై అధికారుల బృందం దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో గుర్తించిన సమస్యలను త్వరలో నిర్వహించే రోడ్ సేఫ్టీ మీటింగ్లో చర్చించి, సంబంధిత శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సీఐ శివ శంకర్ స్పష్టం చేశారు. అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం,



రోడ్డు మరమ్మతులు, ట్రాఫిక్ సూచిక బోర్డుల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం చేయాలని, ఓవర్ స్పీడ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, AMVI సాయి తేజ రెడ్డి, & దీ డీఈ శ్రీహరి, మున్సిపాలిటీ ఏఈ మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తా

**- వెంకటేశ్వర టెంపుల్ ఎంఐజి కాలనీ, ఆకుల బచ్చన్న తోట, అయ్యప్ప స్వామి టెంపుల్, వాసవి కాలనీ**

**- 34వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మ్యాడమ్ లక్ష్మి సాయినాథ్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : వార్డు అభివృద్ధి లక్ష్యంగా రాత్రింబగళ్లు పనిచేస్తానని 34వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మ్యాడం లక్ష్మీ సాయినాథ్ అన్నారు. 34వ వార్డు పరిధిలో వెంకటేశ్వర టెంపుల్ ఎంఐజి కాలనీ ఆకుల బచ్చన్న తోట అయ్యప్ప స్వామి టెంపుల్ వాసవి కాలనీ లు వస్తాయని ఆమె స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ మునిపల్ పరిధిలోగల 34వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మ్యాడమ్ లక్ష్మీ సాయినాథ్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. వార్డులో పరిష్కరించాల్సిన సమస్యలను ముందుగా గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు న్యాయబద్ధంగా అందే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో 34 వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో



గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మిట్టమిది బాలరాజ్
### - ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31(విజన్ ఆంధ్ర ): మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 6వ డివిజన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా మిట్టమిది బాలరాజ్ అధికారికంగా తన నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ తరలివచ్చారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ, 6వ డివిజన్ ప్రజలు తనపై నమ్మకం ఉంచి కార్పొరేటర్‌గా గెలిపిస్తే వార్డు అభివృద్ధిని తొలి ప్రాధాన్యంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్నా కార్పొరేటర్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను వార్డు స్థాయికి తీసుకువచ్చి, పేదలు, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటానని బాలరాజ్ పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధిని వేగవంతం చేయడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. 6వ డివిజన్‌లో గత కొంతకాలంగా మౌలిక వసతుల కొరత, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం ఉందన్న భావన నెలకొని ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి, పారదర్శక పాలన నినాదంతో బాలరాజ్ ముందుకు రావడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, స్థానిక నేతలు పాల్గొని బాలరాజ్‌కు మద్దతు ప్రకటించారు. "వార్డు అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడిగా బాలరాజ్ నిలుస్తాడు" అని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 6వ డివిజన్ ఫలితం నగర రాజకీయాల్లో కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి అజెండా, కేంద్ర రాష్ట్ర స్థాయి నాయకత్వ మద్దతుతో బాలరాజ్ పోటీ ఆసక్తికరంగా మారిందని వారు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మొసలి భాస్కర్ రెడ్డి దళిత మోర్చా నాయకులు కొండయ్య మిట్టమీది నాగరాజ్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.


## అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి
### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్



మంచిర్యాల ప్రతినిధి జనవరి 31,(విజన్ ఆంధ్ర): ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష, దాసరి శ్యామల, జె డి ఎం రామచందర్, ఎ పి ఎం వెంకటేష్, సి సి లు మోహన్, కృపవర్ణ, రాజమణి, వి ఓ ఎ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా 58 మంది బాలకార్మికులకు విముక్తి
### ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 31 (విజన్ ఆంధ్ర ): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు,వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని,నెల రోజుల పాటు జరిగిన ఈ దాడులలో భాగంగా మొత్తం 58 మంది బాల కార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. ఇందులో 09 మంది బాలికలు ఉండగా 49 మంది బాలురు ఉన్నారు.ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన 04 బాలికలు, 27 మంది బాలురలను గుర్తించినట్లు తెలిపారు.బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు.జిల్లాలో మొత్తం 36 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -XII బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా



అప్పగించడం జరిగిందని తెలియజేసారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 నకు గానీ 1098కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ స్మైల్ -XII నకు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి నోడల్ అధికారిగా వ్యవహరించారు.ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన షీటీం ఇన్స్పెక్టర్ రాము ఆరెఎస్సై రమాదేవి ఎస్సైలు విజయ సతీష్,శ్రావణ్ రాఘవయ్య,సమ్మిరెడ్డి,లక్ష్మణ్ ఏఎస్సై నాగయ్య,పీసీలు మల్లికాంబ రాంబాబులను ఈ సందర్బంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లు

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు**

**- జిల్లా ఎస్పీ డి జానకి**

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 (విజన్ ఆంధ్ర ): మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సమయం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించి, అక్కడ భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి వాటికి అనుగుణంగా బందోబస్తు ప్రణాళిక రూపొందించాలని, ఇప్పటినుంచే సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఎన్నికలకు ముందు నుంచే గస్తీ పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలు భంగం కలగకుండా అవసరమైన సిబ్బంది కేటాయింపు, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా వంటి చర్యలను ముందుగానే అమలు చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేకంగా గమనించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అధికారులకు తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏదులాపురంలో బిజెపి విజయం తథ్యం



ఖమ్మం జనవరి 31( విజన్ ఆంధ్ర) : ఏదులాపురం గడ్డపై రాక్షస పాలనను అంతమొందించి, రామరాజ్యాన్ని స్థాపించడమే భారతీయ జనతా పార్టీ ఏకైక అజెండా అని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీలో జరిగిన అభ్యర్థుల పరిచయ వేదిక మరియు దిశా నిర్దేశ సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నెల్లూరి మాట్లాడుతూ.. దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టిన స్ఫూర్తితో ఏదులాపురాన్ని దేశంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఖమ్మం కమ్యూనిస్టుల కంచుకోట అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన గట్టి కౌంటర్ ఇచ్చారు. రేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ బలహీనతకు నిదర్శనమని, ప్రస్తుతం ఏదులాపురంలో వీస్తున్న బీజేపీ గాలిని చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్, వామపక్ష నాయకులు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా చేశారు.గతంలో ఇక్కడ జరిగిన దౌర్జన్యాలు, అక్రమ కేసులను తీవ్రంగా ఖండించిన నెల్లూరి, న్యాయం లేని చోట ధర్మాన్ని స్థాపించేందుకే బీజేపీ వస్తోందన్నారు. కార్యకర్తలు, అభ్యర్థులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీలోని మొత్తం 27 వార్డుల్లోనూ బీజేపీ అభ్యర్థులు బరిలో ఉన్నారని, విజయం బీజేపీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి31 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి చివరి రోజైన మూడవ రోజు జనవరి 30వ తేది వరకు 1371 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మున్సిపాలిటీల వారిగా ధర్మపురి :113 , జగిత్యాల : 530, కోరుట్ల : 337, మెట్ పెల్లి : 291, రాయికల్ : 100, మొత్తం : 1371

# ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 14న




ఖమ్మం జనవరి 31 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ మైనారిటీ సొసైటీల సెంటర్ ఆఫ్ ఎక్సిలెన్స్ నందు ఐఐటీ, నీట్, క్లాట్ ప్రవేశాల కొరకు నిర్వహించే రాష్ట్ర వ్యాప్త ఎంట్రన్స్ పరీక్ష ఫిబ్రవరి 14న జరుగుతుంది అని ఆసక్తి గల విద్యార్థులు ఫిబ్రవరి 5వ తేదీ వరకు మైనారిటీ సొసైటీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ బాలికల కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖమ్మం మరియు కొత్తగూడెం విద్యార్థినుల కొరకు ఖమ్మం రాపర్తి నగర్ నందు గల ఖమ్మం బాలికలు 1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉచితంగా నాణ్యమైన బోధన, డిజిటల్ క్లాసులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, IIT`JEE, NEET కోచింగ్, వసతి మరియు భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. మరిన్ని వివరాల కోసం రాపర్తి నగర్ కాలేజీ నందు గానీ 9154365017 నంబర్ నందు గానీ సంప్రదించి ఈ సువర్ణవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఘనంగా జంతు సంక్షేమ పక్షోత్సవంనిర్వహా



జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి31 (విజన్ ఆంధ్ర) : జంతు సంక్షేమ పక్షోత్సవం కార్యక్రమం లో భాగంగా జెడ్.పి.హెచ్.ఎస్ పురాణిపెట్ జగిత్యాల లో జరిగిన కార్యక్రమం అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత,జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి14 నుండి జనవరి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవంను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్.లత మాట్లాడుతూ.ఈ పక్షోత్సవం ప్రధాన లక్ష్యం జంతువుల పట్ల మానవీయ దృక్పథాన్ని పెంపొందించడం, జంతు సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని ఈ కార్యక్రంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశువులకు తగిన ఆహారం,నీరు, నివాసం కల్పించడం, వ్యాధుల నివారణ, టీకాల ప్రాధాన్యత, జంతువులపై హింసను నివారించడం వంటి అంశాలపై మాట్లాడారు.పక్షోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన మరియు చిత్రలేఖన పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి.ప్రకాష్ వివరించారు.జంతువులు మన జీవన భాగస్వాములని, వాటి సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, ఈ జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.ఈ కార్య క్రమంలో సహాయ సంచాలకులు, డాక్టర్ మదన్ మోహన్, పశు వైద్య అధికారి డాక్టర్ నరేష్ గడ్డం, డాక్టర్ వాసు పావని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతి, రామ కృష్ణ, చంద్ర శేఖర్,ఎల్.ఎస్.ఎ, రవీందర్ కార్యాలయ సహాయకులు రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర జనవరి 31 : రేపు రేపు తెలంగాణ అన్ని జిల్లాల్లో శాంతియుతంగా ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు రేపు రాష్ట్రంలోని 12,000 పైచిలుకు గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలుప్రతి మున్సిపల్ మరియు నియోజకవర్గ కేంద్రాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు మరియు రాస్తారోకోలు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారిపై కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్నఅప్రజాస్వామిక, రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూరేపురాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్, ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు వివేక్, కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలమల్లు తదితరులు పార్టీశ్రేణులకుపిలుపునిచ్చారు.ప్రభుత్వంఉద్దేశపూర్వకంనే కేసీఆర్ గారిని వేధిస్తోందని, రాజకీయ వేధింపుల్లో భాగంగా ఆయనను అవమానిస్తూఅమానుషంగాప్రవర్తిస్తోందని మండిపడ్డారు. టెలిఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, ఇప్పుడు సిట్ (రాజు) విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన మరియు నీచమైన వైఖరి అని అభివర్ణించారు.రేపటి నిరసన కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రంలోని 12,000 పైచిలుకు గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలు నిర్వహించాలని వీరు సూచించారు. అలాగే ప్రతి మున్సిపల్ మరియు నియోజకవర్గ కేంద్రాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు మరియు రాస్తారోకోలు చేపట్టడం ద్వారా ప్రభుత్వానికి నిరసన సెగ తగిలేలా చేయాలనిపిలుపునిచ్చారు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎక్కడికక్కడ తమ సొంత జిల్లాల్లోనే ఉండి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆదేశించారు. నిరసనలు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఉండాలని, పోలీసులతో ఘర్షణలకు తావివ్వకుండా ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని కోరారు.

# సిద్దిపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్లక్ష్య రాజ్యం..!

**-చెత్తకుప్పగా మారిన ప్రాంగణం..!**

**-శిథిల టాయిలెట్లు.. భద్రతా లోపాలు..!**

**-స్టాంప్ డ్యూటీతో కోట్ల ఆదాయం.. కానీ ప్రజలకు కనీస సౌకర్యాలే కరవు..!**

**-కనీసం నేమ్ బోర్డు కూడా లేని పరిస్థితి..!**







సిద్దిపేట, ప్రతినిధి, జనవరి 31 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు వచ్చే ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయమైనప్పటికీ, ఇక్కడ మౌలిక సదుపాయాల లేమి స్పష్టంగా కనిపిస్తోంది.కార్యాలయ ప్రాంగణం మొత్తం చెత్తతో, ఎండిపోయిన ఆకులతో నిండిపోయి ఉండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. టాయిలెట్లు శిథిలావస్థలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.కార్యాలయ భవనం గోడలపై పెచ్చులు ఊడిపోతూ, పచ్చిక పెరిగి నిర్మాణం క్రమంగా పాడవుతున్న పరిస్థితి నెలకొంది. విలువైన రికార్డులు, ఎలక్ట్రానిక్ మిషన్లు ఉన్నప్పటికీ కనీస భద్రతా చర్యలు లేకపోవడం గమనార్హం. ఫైర్ సేఫ్టీ సదుపాయాలు లేకపోవడం ప్రమాదకరంగా మారింది. వికలాంగులు, వృద్ధులు రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి రావాల్సి వచ్చినప్పుడు వీల్‌చైర్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ వీల్‌చైర్ వెంట తెచ్చుకున్నా, మెట్ల పక్కన ర్యాంప్ లేకపోవడంతో కార్యాలయంలోకి వెళ్లడం సాధ్యంకాని పరిస్థితి ఉంది.అలాగే కార్యాలయానికి ఇరువైపులా ఉన్న దారులు పూర్తిగా గుంతలమయంగా మారి, ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి."ఇక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వస్తే పని కంటే ఇబ్బందులే ఎక్కువ. ఇది ప్రభుత్వ కార్యాలయమా లేక పాడుబడ్డ భవనమా?" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వేల రూపాయల స్టాంప్ డ్యూటీ వసూలు చేస్తున్న కార్యాలయంలో కనీస శుభ్రత, నిర్వహణ లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు, సంబంధిత ఉన్నత శాఖలు ఇప్పటికైనా స్పందించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# సాయి ఎక్సలెంట్ స్కూల్ లో డిజిటలైజేషన్ ప్రారంభించిన సీ ఐ శ్రీలక్ష్మి

**- మండల స్థాయిలో ఫీజు. కార్పొరేట్ స్థాయిలో విద్య.**

**- సాయి ఎక్సలెంట్ పాఠశాల డిజిటలైజేషన్ చేయడం అభినందనీయం.**

**- జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి**



జూలూరుపాడు ఫిబ్రవరి 1 (విజన్ ఆంధ్ర) మండలంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో జనవరి 31 శనివారం జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి పాఠశాల డిజిటలైజేషన్ కి సంబంధించి బ్రోచర్ ను విడుదల చేయడం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం అభినందించదగిన విషయం అన్నారు. అదేవిదంగా గత ఏడాది విద్యా సంవత్సరంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం కూడా చాలా గొప్పగా సంతోషించవలసిన విషయం అన్నారు. విద్యార్థులు విని నేర్చుకోవడం కాకుండా చూసి నేర్చుకుంటే ఎక్కువ జ్ఞాపకం ఉంటుంది అని మేధావులు, విద్యావంతులు, కార్పొరేట్ విద్యాసంస్థలు డిజిటలైజేషన్ క్లాసులు నిర్వహిస్తున్నాయని మన మండలంలో కూడా అదే ఉద్దేశం తో తక్కువ ఫీజుల తో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే ఆలోచనతో సాయి ఎక్సలెంట్ పాఠశాలను డిష్టలైజేషన్ నిర్వహిస్తున్నారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ పిల్లలకు కూడా మంచి విద్యావంతులుగా చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పల్లె, పల్లెకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో 2026 -2027 విద్యా సంవత్సరానికి ముందుకు అడుగులు వేసేదాని లో భాగంగా డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థ తో ఒప్పందం చేసుకొని నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు జూలూరు పాడు సి ఐ శ్రీ లక్ష్మి కు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు విద్యా సంస్థల జిల్లా సెక్రటరీ, సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో, విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ నరసింహారావు, సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన నాగలక్ష్మి, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నబీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, పావని, సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, సునంద, హైమావతి, శాంతమ్మ, భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు ఖ.రమేష్, sk. చాంద్, v. చందర్, A. అశోక్, అచ్చయ్య, సమీర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం....

**- అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్...**

**- రోడ్డు భద్రత అవగాహనపై హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ ప్రారంభించిన అదనపు ఎస్పీ..**





జగిత్యాల జిల్లా ప్రతినిధి జనవరి31 (విజన్ ఆంధ్ర) : ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఈ రోజు జగిత్యాల పట్టణంలోని ఆర్డీఓ చౌరస్తాలో, పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగంపై అవగాహన బైక్ ర్యాలీని అదనపు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరేవ్ అలైవ్ – ఎ క్యాంపింగ్ ఫర్ సేఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు రోడ్డు ప్రయాణం సమయంలో సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసుకోవడమని పేర్కొన్నారు. వాహనాలను తక్కువ వేగంతో నడపడం, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడమే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని, దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి ప్రమాదాలు కొంత మేరకైనా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆర్డీఓ కూడలి నుండి కొత్త బస్టాండ్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, డి.టి.ఓ శ్రీనివాస్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, ఎం.వి.ఐ వెంకన్న, ఎ.ఎం.వి.ఐ అభిలాష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పకృతి వ్యవసాయం పై కృషి సఖిలకు శిక్షణ





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : పకృతి వ్యవసాయంపై కృషి సఖిలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (NMNF) కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద (నాచురల్ ఫార్మింగ్) "ప్రకృతి వ్యవసాయం" పై జిల్లాలో ఎంపిక చేసిన 20 క్లస్టర్స్ కృషి సఖిలకు జనవరి 27 మంచి 31 వరకు మొదటి విడత 5 రోజుల ముగింపు శిక్షణా కార్యక్రమం జిల్లాలో FTC కార్యాలయంలో నిర్వహించారు. శిక్షణలో ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, నేల ప్రాధాన్యత, పంటల మార్పిడి, రసాయన రహిత ఎరువులు, పురుగు తెగుళ్ళ నివారణకు కషాయాలు, సమగ్ర సుస్థిర వ్యవసాయం, దేశవాళీ విత్తనాలు గురించి వివరంగా శిక్షణా ఇవ్వడం జరిగింది. రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడడం తగ్గించి, నేల ఆరోగ్యం బాగు చేసి, వాయు, నేల, నీటి కాలుష్యం తగ్గించి తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించాలని ముఖ్య ఉద్దేశ్యంతో మొదటి విడత 5 రోజుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. ఈ చివరి రోజు కార్యక్రమంలో కృషి సఖిలకు ముగింపు కార్యక్రమము నిర్వహించి శిక్షణ పూర్తి అయినట్లు సర్టిఫికెట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైమావతి ఎడిఎ, మాధవి ఎడిఎ, ఇష్రత్ సుల్తానా ఎ.ఓ, చంద్రశేఖర్ N.G.O, జుజూ జూఖదీ చైర్మెన్, మాస్టర్ ట్రైనెర్స్ పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట (మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 31 విజన్ ఆంధ్ర : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు– 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ కుట్రలో భాగమే కెసిఆర్ కి ఇచ్చిన సీట్ నోటీసులు.



జూలూరు పాడు ఫిబ్రవరి 1 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ట దిగజార్చాలని కుట్ర చేస్తూ సిట్ నోటీసులు ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మరియు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ గారి ఆదేశాలు మేరకు రేపు అనగా ది 01 ఫిబ్రవరి 2026 ఆదివారం రోజున ఉదయం 09:00 గంటలకు నియోజకవర్గం వ్యాప్తంగా, అన్ని మండల కేంద్రాలలో మరియు గ్రామాలలో కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి, ఎక్కడికక్కడ రాస్తా రోకోలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలి అని వైరా నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున పిలుపునిస్తున్నాము అని బీ ఆర్ ఎస్ వైరా నియోజకవర్గ నాయకులు గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు– 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## 5 నుంచి చీకర్లపల్లి రైతులు భూముల రీ సర్వే

**- తాసిల్దార్ కిష్టా నాయక్**

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : ఫిబ్రవరి 5వ తేదీ నుంచి హన్వాడ మండల పరిధిలోని చీకర్లపల్లిలో రైతుల భూములలో రీసర్వే చేపట్టినట్లు హన్వాడ తాసిల్దార్ కిష్ట్యానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేను ల్యాండ్ కమిషనర్ , ల్యాండ్ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు.సర్వే పూర్తి చేసిన తర్వాత మార్చి 2న చీకర్లపల్లి రైతులతో వేపూరు గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని , రైతులు రీసర్వే కు సహకరించాలని కోరారు.

## మున్సిపల్ సాధారణ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**- ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దీవి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు కాత్యాయని దేవి సూచించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఏనుగొండ లో మున్సిపల్ డివిజన్ కార్యాలయం,భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లో గల దయానంద విద్యా మందిరం పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల లొకేషన్ ను పరిశీలించారు పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్,మైక్రో అబ్జర్వర్ లను నియామకం చేసి పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రం లొకేషన్ లో పోలీస్ అధికారులు శాంతి భద్రతల సమస్య లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మహిళా కళాశాలలో వ్యాస పూర్ణిమ దినోత్సవం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటానమస్ ) సంస్కృతం విభాగం, తెలుగు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వ్యాస పూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు , ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్ పద్మా అనురాధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పద్మా అనురాద మాట్లాడుతూ. వ్యాసభగవానుడు భారతీయ సనాతన ధర్మానికి మూలం అని , మన ధర్మ గ్రంథాలు రచించిన మహా పురుషుడు వేద వ్యాసులని జాతి స్మరించదగ్గ వ్యక్తే కాక సాక్షాత్ విష్ణురూపమని తెలిపారు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ సకల భాషలకు మూలమైన సంస్కృతములో 108ఉపనిషత్తులను, 18 పురాణాలను, మహాభారతాన్ని, భగవతాన్ని ,నాలుగు వేదాలను , రచించి సకల మనవాళికి, సమాజానికి అందించారని, మన ధర్మ గ్రంథాలలో ఎన్నో వైజ్ఞానిక విషయాలు ఉన్నాయని తెలిపారు .సంస్కృత విభాగాధిపతి వాసంతి మాట్లాడుతూ విద్యార్థులు గురుపరపరంగా విధిగా సంస్కృత జ్ఞానాన్ని సంపాదించాలని తెలిపారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్ శర్మ మాట్లాడుతూ సమస్తమైనటువంటి వైజ్ఞానిక ,ధార్మిక ,ధర్మ గ్రంధాలు వేద వ్యాసుడు మనకు అందించాలని వారిని అందిపుచ్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్కృత విభాగాధిపతి వాసంతి,సంస్కృత అధ్యాపకులు బి వెంకట్ రెడ్డి ,తెలుగు అధ్యాపకులు డాక్టర్ సునీత ,హేమలత, ప్రభాకర్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ప్రదీప్ కుమార్ , కళాశాల విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని వ్యాస పూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : అధనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ శనివారం మహబూబ్ నగర్ అర్బన్ మండలంలోని ఫర్టిలైజర్ షాప్ లను జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేష్ తో కలిసి ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు.ఈ సంధర్బంగా యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా ఏ విదంగా రైతులకు సరఫరా చేస్తున్నారో పరిశీలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరా యాప్ ద్వారా సరఫరా చేయటం జరుగుతుందని,జిల్లాలో యూరియా ఎలాంటి కొరత లేదని తెలిపారు. .ప్రస్తుతం జిల్లాలో 15,825 బ్యాగ్ ల యూరియా సరఫరా కు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. అదే విదంగా జిల్లాలో ఇంతవరకు 58,288 మంది రైతులకు 2,05,222 యూరియా బ్యాగ్ లను సరఫరా చేయటం జరిగిందని వెల్లడించారు.

## నేడు గొట్టుముక్కలలో హెల్త్ క్యాంప్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టుముక్కుల( సీతారాంపూర్) గ్రామంలో ఆదివారం ఉదయం 7 గంటల 30 నిమిషాల నుండి గ్రామపంచాయతీలో సుజీవన ని నచురల్ కేర్ సెంటర్ కామారెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 200 రూపాయలకే పూర్తి బాడీ స్కానింగ్, ఇతర టెస్టులు చేస్తామని,మందులు, సైతం 50 శాతం రేటు తగ్గించి అందించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సత్యం చేసుకోవాలన్నారు.

# షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లు మంజూరు చేయాలి

**- షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాలు**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర : జిల్లాలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని,విద్యార్థులకు ప్రీ,పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు వంద శాతం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. బుద్ద ప్రకాష్ జ్యోతి ఆదేశించారు షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి శాఖ వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు..శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లతో కలిసి విద్యాశాఖ ఎం. ఈ. ఓ.లు,షెడ్యూల్డ్ కులాల శాఖ వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని,విద్యార్థులకు ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ల రిజిస్ట్రేషన్,మంజూరు పై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్,పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు కు ఎస్. సి.వసతి గృహాలు,ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులు సంఖ్య ఎంత?ఇందులో ఎంత మంది కి రిజిస్ట్రేషన్ చేశారు.ఎంత మందికి మంజూరు చేశారు. ఎంత మంది అకౌంట్ లలో స్కాలర్ షిప్ డబ్బులు జమ చేయడం జరిగింది తదితర విషయాలపై సమీక్షించారు జిల్లాలో ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ 42 శాతం,పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు,62శాతం పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు మంజూరు పూర్తి చేసినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని తెలిపారు. రాష్ట్రం లో ఇతర జిల్లా లతో పోలిస్తే మహబూబ్ నగర్ జిల్లా వెనుక బడి ఉందని తెలిపారు. వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రాల మంజూరు,అకౌంట్ ఆదార్ సీడింగ్ వలన స్కాలర్ షిప్ పెండింగ్ ఉన్నట్లు వివరించారు. సీసీ.కుంట మండలం లో 80 శాతం చేయడం పట్ల అభినందిస్తూ మిగతా మండలాల వసతి గృహ సంక్షేమ అధికారులు కూడా ఈ సంవత్సరం నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ లకు ఎం. ఈ. ఓ.లు, హెడ్ మాస్టర్ లు కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు మంజూరు అవసరం ఉన్న విద్యార్థుల జాబితా అంద చేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులకు వసతి గృహ సంక్షేమ అధికారులు దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చెయ్యాలని సూచించారు. దరఖాస్తుల హార్డ్ కాపీలు జిల్లా అధికారి కార్యాలయం లో వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రెన్యువల్ దరఖాస్తులు పూర్తి చేసినట్లు, ప్రెష్ దరఖాస్తులు కూడా త్వరగా రిజిస్ట్రేషన్,మంజూరు కు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ కు 2814 మంది విద్యార్థులకు 1325 మంది రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు మండల స్థాయిలో పాఠశాలలు, కళాశాలలకు క్యాంప్ లు ఏర్పాటు చేసి కుల ,ఆదాయ,ఆదార్ సీడింగ్ పూర్తి చేయాలని అన్నారు.ఆదార్ సీడింగ్ పోస్టల్ అకౌంట్ ఓపెన్ చేయించాలని, సులభత రంగా అకౌంట్ ఆదార్ సీడింగ్ పూర్తి అవుతుందని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు 696 దరఖాస్తులు కళాశాల స్థాయిలో పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. 648 విద్యార్థుల దరఖాస్తులు ఆదార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు పాఠశాలల, కళాశాలల ను వసతి గృహ సంక్షేమ అధికారుల కు టార్గెట్ కేటాయించాలని, బాధ్యత పెరుగు తుందని అన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు ప్రగతి ఆధారంగా వార్షిక ఇంక్రిమెంట్ లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు బడ్జెట్ ఉందని వంద శాతం సాధించాలని సూచించారు. ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లు,విద్యార్థులు సంఖ్య,సమస్యలు ,బడ్జెట్ పై చర్చించారు.కాస్మొటిక్ చార్జీలు మార్చి వరకు బడ్జెట్ విడుదల చేస్తామని తెలిపారు విద్యార్థిని విద్యారులకు చదువుతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు..నూతన హాస్టల్ భవనాలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు .హాస్టల్ లలో స్పోర్ట్స్,ఫుడ్, మెస్,సర్వింగ్,లైబ్రరీ ఇతర, కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు సమావేశం లో సాంఘిక సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ శ్రీధర్,జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, ఆర్.డి. ఓ నవీన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత,డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్,సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు





జన్నారం, జనవరి 31 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆవిర్భావ దినోత్స వ వేడుకలను గల్ఫ్ కార్మికులు ఘనంగా నిర్వహిం చారు.తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య ఆదేశాల మేరకు శనివారం రోజున జన్నారం పట్టణ కేంద్రం లోని బస్టాండ్ వద్ద గల్ఫ్ కార్మికులు ఆరవ ఆవిర్భా వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మగ్గిడి తిరు పతి తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి జెండాను ఆవిష్కరించి గల్ఫ్ కార్మికులకు శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గల్ఫ్ కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం కమిటీ నిరంతరం పోరాడుతుందని తెలిపా రు. గల్ఫ్లో ఆపదలో ఉన్న కార్మికులను దేశ శాఖ ల నాయకులు తమ శక్తిని మించి సొంత డబ్బులు ఖర్చు చేసుకుంటూ ఎంబీసీతో పాటు ప్రభుత్వ శా ఖలతో సమన్వయం చేసుకుంటూ ఆదుకుంటు న్నారని ఇప్పటివరకు తెలంగాణతో సహా ఇతర రా ష్ట్రాల ఎన్నో కుటుంబాలకు మా కమిటీ సహాయం చేసిందని ఆయన వివరించారు. అనంతరం ఇటీవ ల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పలు గ్రా మాలలోని గల్ఫ్ కార్మికులు పోటీ చేసి సర్పంచులు గా, వార్డు సభ్యులుగా విజయం సాధించిన సంద ర్భంగా మండలకేంద్రంలోని ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో సన్మాన సభ ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్, తిమ్మాపూ ర్, మహమ్మదబాద్, రోటిగూడ, చింతగూడ, జన్నా రం, పొనకల్, అక్కపెల్లి గూడెం, దేవునిగూడెం, క వ్వాల్, కామన్ పెల్లి, కిష్టపూర్, ధర్మారం, బాదంప ల్లి, చెర్లపల్లె, ఇందనపెల్లి, మురిమడుగు గ్రామాలకు చెందిన గల్ఫ్ కమిటీల సభ్యులు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

**- జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఫిర్యాదుదారులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి నెలలో ఇప్పటివరకు మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, వారు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన ఉద్దేశమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు బదిలీ చేస్తూ, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల కోసం జిల్లా ఎస్పీతో పాటుగా జిల్లా లోని పోలీస్ అధికారులు అందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి మంగళవారం, గురువారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం ద్వారా క్లిష్టమైన, ప్రతికూల ఫిర్యాదులను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఎస్పీ సూచించారు. అనంతరం పోలీస్ అధికారులకు కీలక సూచనలు చేస్తూ.. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆదేశించారు. ఫిర్యాదుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పారదర్శకమైన సేవలు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఏఎస్**






జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి31 (విజన్ ఆంధ్ర) : శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.అన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి,రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి,శాతం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లు ను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు "బుక్ ఎ కాల్ సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 69.94 శాతం జరిగిందని తెలిపారు.100 శాతం పూర్తయ్యేలా అధికారులందరు సమన్వయం తో పని చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత, జగిత్యాల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, శ్రీనివాస్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణను పకడ్బందీగా నిర్వహించాలి..

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**ఖమ్మం, జనవరి -31**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల మ్యాపింగ్ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వారి తరపున ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని అన్నారు. జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ పట్ల రాజకీయ పార్టీలకు అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పెండింగ్ ఫారం 6, 6ఏ, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలి.





జన్నారం, జనవరి 31 (విజన్ ఆంధ్ర) : గల్ఫ్ కార్మి కులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవా లని జన్నారం మండలంలోని కామన్ పెల్లి గ్రామ తె లంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు అన్నారు.టియు డబ్ల్యు డబ్ల్యు సి గల్ఫ్ కార్మికు ల సంక్షేమ సమితి 6వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజున ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గల్ఫ్ కార్మికులు ఘనంగా నిర్వహించి జెండాను ఎ గురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జన్నారం మండలంలో మొదలుకొని చుట్టుప క్కల గ్రామాల్లో నివసిస్తున్న కార్మికుల కోసం అదే విధంగా వివిధ దేశాల్లో కార్మికులుగా పనిచేస్తున్న గల్ఫ్ కార్మికుల ఐక్యత కోసం ఏర్పాటు చేసిన సంస్థ తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అని అన్నారు. ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు అన్ని విధా లుగా అండగా నిలబడాలని గల్ఫ్ నుండి తిరిగి వ చ్చి స్థానికంగా ఉంటున్న కార్మికులకు ఉపాధి క ల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కార్మి కుల సంక్షేమ సమితి గ్రామ వ్యవస్థాపకులు జును గురు నాగరా జు, అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యాక్షులు వంగాల శేఖ ర్, ప్రధాన కార్యదర్శి చాట్ల తిరుపతి, కార్యదర్శి జునుగురు వెంకటేష్, ముఖ్య సలహా దారులు బోర్ల కుంట వెంకటేష్, జునుగురు రామ న్న, సభ్యులు కొలిమి కుంట్ల లక్ష్మీపతి, కందుల శ్రీను,గంధం చి న్నాన్న, కొలిమికుంట్ల సత్తన్నా, గం ధం రాయలిం గు, రుద్దుల సత్తయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- పోలీసు, రెవిన్యూ అధికారులు



నారాయణపేట (మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 31 విజన్ ఆంధ్ర : ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యశీగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో అకడమిక్ ప్రమాణాలపై ఎస్.సి.సంక్షేమ శాఖ కార్యదర్శి డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి సమీక్ష





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ (రాజణణ) కార్యదర్శి డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి శనివారం జడ్చర్లలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ( బాలికలు) ను సందర్శించి విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటగా 5 వ తరగతి గదులను పరిశీలించిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి అవగాహనను పరీక్షించారు. ఐదో తరగతి పాఠ్యపుస్తకాలను మరింత రంగురంగులుగా మార్చి, బేసిక్, ఇంటర్మీడియట్, అడ్వాన్స్డ్ అనే మూడు స్థాయిల్లో అందించాలని ఆదేశించారు. విద్యార్థుల ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఇంగ్లిష్ లాంగ్వేజ్ నిపుణులను నియమించాలని సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తరగతిని సందర్శించి ఫిజిక్స్ బోధనను పరిశీలించారు. బోధనా విధానాన్ని ప్రశంసించిన ఆయన, విద్యార్థులు గ్రావిటేషన్, ఎలాస్టిసిటీ, స్ట్రెస్ వంటి అంశాలను వివరంగా వివరించడాన్ని మెచ్చుకున్నారు. విద్యార్థుల వెల్‌నెస్ హెల్త్ సెంటర్, భోజనశాల, వసతి గృహాలు, క్రీడా మైదానం, ఆర్ఓ తాగునీటి ప్లాంట్ తదితర సదుపాయాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారూ. వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన కార్యదర్శి, అతి తక్కువ సదుపాయాలతో కూడా విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సాధ్యమైన అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తరగతి గదులు, వసతులు, బోధనలో మెరుగుదల అవసరాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా అందించాలని ఆదేశించారు. తదనంతరం జడ్చర్ల TGSWREIS ప్రాంగణంలో జిల్లా అధికారులు, యస్ సి వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, జోనల్ అధికారులు, ప్రిన్సిపాల్లతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా TGSWREIS జడ్చర్లకు 25 సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో దీనిని ఒక మైలురాయిగా జరుపుకోవాల్సిన అవసరం ఉందని కార్యదర్శి తెలిపారు. విద్యార్థులకు కావలసి పుస్తకాలు, యూనిఫార్ములు, దుప్పట్లు, తువాళ్లు, కాస్మెటిక్స్ వంటి మౌలిక అవసరాలు సమయానికి అందుతున్నాయా అనే అంశాన్ని ఆయన పరిశీలించారు. 640 మంది విద్యార్థులకు 32 మంది సిబ్బంది సరిపోతున్నారా అనే విషయంపై చర్చించారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ వంటి ప్రధాన విషయాల్లో నిపుణులైన ఉపాధ్యాయులను నియమించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అధికారులకు ఆదేశించారు. రోజుకు మూడు సార్లు అసెంబ్లీ నిర్వహిస్తూ ఉపన్యాసాలు, ప్రసంగాలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రిన్సిపాల్ వివరించారు. కోడింగ్ క్లాసులు, మానసిక ఆరోగ్యానికి 'ప్రాజెక్ట్ సంపూర్ణ', మిషన్ ప్రకృతి, ఈట్ రైట్ ప్రోగ్రామ్, వాయిస్ ఫర్ గర్ల్ లీడర్‌షిప్ వంటి ప్రత్యేక కార్యక్రమాల అమలుపై కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE) కింద ఉన్న జూనియర్ కళాశాలలో జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు నిపుణ ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. క్రీడలపై దృష్టి సారించిన కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పాఠశాలలో ఎటువంటి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వాలీబాల్, ఖో-ఖో, బాల్ బ్యాడ్మింటన్, కరాటే వంటి శిక్షణలు అందిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. మౌలిక వసతులు బాగున్నప్పటికీ, రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉందన్నారు కార్యదర్శి బుద్ధ ప్రకాష్ అన్నారు. బోధనా సిబ్బందిలో మూడో వంతు తాత్కాలిక నియామకాలేనని గమనించిన ఆయన, శాశ్వత సిబ్బందిని నియమించి బోధన నాణ్యతను పెంచాలని సూచించారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, గణితం విభాగాలుగా ప్రత్యేక డిపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. శాశ్వత హాస్టల్ వార్డెన్ లేకపోవడంపై స్పందిస్తూ, ప్రత్యేక సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు ఆయన సూచించారు. రాజ, ఇంటర్మీడియట్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు అభినందించిన ఆయన, 95 శాతం పైగా మార్కులు సాధించే విద్యార్థుల సంఖ్యను పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. మరింత మంది విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్ సీట్లు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ తరగతులు, హైబ్రిడ్ బోధనా విధానాలు, ఫ్యాకల్టీ సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు, డిజిటల్ కంటెంట్ వినియోగంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలల పరిస్థితిని సమీక్షించిన ఆయన, అవసరమైన సదుపాయాలు కల్పించాలని జాయింట్ సెక్రటరీలను ఆదేశించారు. డిగ్రీ స్థాయిలో ప్రత్యేక సబ్జెక్టులపై మాత్రమే దృష్టి సారించాలని, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను సమగ్ర హాస్టళ్లుగా మార్చి విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలను ఎంచుకునే విధంగా వ్యవస్థను రూపొందించాలని సూచించారు. అనంతరం కార్యదర్శి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంచి పోషకాహారం అందిస్తున్నందుకు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, యస్ సి వెల్ఫేర్ అదనపు కార్యదర్శి గీత, జాయింట్ సెక్రటరీలు శక్రు నాయక్, శర్మ, శ్రీనివాస్, అదనపు డైరెక్టర్ శ్రీధర్, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జోనల్ అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## పట్టణం లోని వృద్ధాశ్రమం, బాలసదనంలను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



నారాయణపేట (మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 31 విజన్ ఆంధ్ర : శనివారం నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం, బాలసదనం లను నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ గారు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్ధులని సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధుల, బాలల ఆశ్రమాలలో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంటనే తెలియజేయాలని తదుపరి సిబ్బంది వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ లను చెక్ చేశారు. మౌలిక వసతులైన బెడ్ షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు, ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. పిల్లలకు మరియు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా అలాగే పిల్లలు మరియు వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ చలికాలం గనుక సీజనల్ వ్యాధులు రాకుండా పిల్లలని, వృద్ధులని జాగ్రత్తగా చూసుకోవాలనీ అలాగే 24 గంటలూ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

## ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు లబ్ది చేకూర్చాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి జనవరి 31 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హులైన నిరుపేదలకు లబ్ది చేకూర్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మక్తల్ నియోజక వర్గంలోని ఉట్కూరు, మక్తల్, మాగనూరు, కృష్ణా, నర్వ మండలాలలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, గ్రామ పంచాయతీల లో ఆస్తి పన్ను వసూళ్ల పై కలెక్టర్ ఆయా మండలాల ఎంపీడీవో లు, ఎంపివో లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పై అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో మక్తల్ నియోజక వర్గం వెనుకబడి ఉండటంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయిలో ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా చేయించాలన్నారు. గ్రామాల వారీగా ఇచ్చిన లక్ష్యం ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలలో పూర్తిగా వెనకబడిన కృష్ణా మండలానికి సంబంధించి ఎంపీడీవో ను వివరణ కోరారు. పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామాలకు రోజూ ఉదయం 9:30 గంటల లోపు చేరుకోవాలని లేని పక్షంలో వేతనంలో కోత విధించాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలకు ఆలస్యంగా వస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఎందుకు ఆలస్యంగా వస్తున్నారని నిలదీశారు. ఎవరి గ్రామాలలో వారు ఉదయం 9:30 గంటలకు అందుబాటులో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. కారణాలు చెప్పకుండా పనితీరు మెరుగు పరచుకోవాలన్నారు. అలాగే గ్రామాలలో జాబ్ కార్డులు ఉన్న వారికి కనీసం 100 రోజుల పని దినాలను కల్పించాలని తెలిపారు. లేబర్ టర్న్ అవుట్ పెంచాలన్నారు. గ్రామాల్లో నిర్దేశించిన ఆస్తిపన్ను లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. వారం రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం అమలు, ఆస్తి పన్ను వసూళ్ల లక్ష సాధనకు కృషిచేసి ఆయా పథకాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, ఆయా మండలాల ఎంపీడీవో లు, ఎంపీ ఓలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- కలెక్టర్ పమేలా సత్పతి.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 31 (విజన్ ఆంధ్ర) : కరీంనగర్ కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



నారాయణపేట ( మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 31 విజన్ ఆంధ్ర : ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ. లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందు గా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. 40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని, బ్లర్డ్ ఫొటోస్, డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, సీ సెక్షన్ అధికారినిలు జయసుధ రాణి దేవి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (విజన్ ఆంధ్ర) : ప్రశాంతమైన వాతావరణంలో సమర్థవంతంగా అధికారులు మున్సిపాలిటీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో షాద్ నగర్ మున్సిపాలిటీకి సంబంధించిన నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి, ఎన్నికల అబ్జర్వర్ మయంక్ మిట్టల్ తో కలిసి శనివారం పరిశీలించారు.నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియను పరిశీలిస్తూ ఏ విధంగా స్క్రూటిని చేస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకొని, పొరపాట్లు జరగకుండా చేయాలని, వారికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి షాద్ నగర్ మున్సిపాలిటీకి సంబంధించిన ఏర్పాట్లను, ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తు, ఎన్నికలకు సంబంధించిన ఫర్నిచర్ అదేవిధంగా స్టేషనరీ తదితర అంశాలను మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డిని అడిగి తెలుసుకొని వాటిని పరిశీలించారు.నామినేషన్లకు సంబంధించి స్క్రూటిని ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమును, కౌంటింగ్ హాల్ ను పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అశ్రద్ధ చేయకూడదని సజావుగా జరిగే విధంగా అధికారులు సిబ్బంది అందరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లను ప్రక్రియను పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు మరియు 13న జరగబోయే కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ కు వివరించారు.కలెక్టర్ వెంట షాద్ నగర్ ఆర్డీఓ సరిత, షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,తహశీల్దార్ నాగయ్య, స్పెషల్ ఆఫీసర్ రామరావు, ఎస్.హరీష్, సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ నాయకుల చేరికలు



మంచిర్యాల ప్రతినిధి జనవరి 31,(విజన్ ఆంధ్ర) : మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 55, 56 వ డివిజన్ లకు చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పానగంటి శ్రీనివాస్ రమాదేవి,జెట్టి చరణ్ దాస్, జెట్టి శంకర్ శనివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్ల శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నియోజకవర్గం లో మెడికల్ కాలేజీ,సూపర్ స్పెషలిటీ అసుపత్రి, నర్సింగ్ కళాశాల, క్రీడామైదానం, ఇండస్ట్రియల్ పార్క్ తదితర అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఇవే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అండగా నిలబడతామని అన్నారు. వీరితో పాటు మరికొంత మంది నాయకులు పార్టీలో చేరారు.

## శోభాయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన సుడా చైర్మన్

**- భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకోవాలన్న సుడా చైర్మన్.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 31 (విజన్ ఆంధ్ర) : మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల చివరి ఘట్టం శోభాయాత్ర ఆదివారం సాయంత్రం 7 గంటలకు మార్క్ ఫెడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవోపేతంగా సాగుతుందని ఈ శోభాయాత్ర లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యే అవకాశం పొందాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించి ఎండోమెంట్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.వంశపార ట్రస్టు సభ్యులు చకిలం గంగాధర్,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఉత్సవ కమిటి సభ్యులు సిరిపురం మనోజ్,కోమళ్ళ శిరీష,ఉప్పల బాలాజి,స్వప్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.